ప్రజాశక్తి

శుక్రవారం 10 నవంబర్ 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

ఆయకట్టుకు నీరు కరువు

- కనిష్ట స్థాయికి నీటి నిల్వలు
- వట్టిపోతున్న జలాశయాలు
- ఎండిపోతున్న పంటలు
- కొనసాగుతున్న వర్షాభావం
- చలించని ఎమ్మెల్యేలు

తాండవ జలాశయంలో తగ్గిన నీటిమట్టం

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

జిల్లాలో జలాశయాల కింద సాగుచేస్తున్న రైతుకు కూడా పంట నష్టం ముప్ప తప్పేలాలేదు. వర్షాభావ పరిస్థితులు కొనసాగడంతో జలాశయాల నీటి నిల్వలు చివరి దశకు వస్తున్నాయి. మరో పది రోజులు వర్షాల్లేకపోతే వరి పంటకు నీరివ్వలేని కనిష్ట స్థాయికి జలాశయాలు చేరుకోనున్నాయి. కరువు పరిస్థితులు తీవ్రంగావున్నా ప్రభుత్వం కరువు గుర్తించ నిరాకరించింది. పొట్ట దశలో వరి పంటకు నీరు ఇవ్వలేకపోవడంతో పంట దిగుబడులు భారీగా తగ్గనున్నాయి. చేతికొచ్చిన పంట కూడా నాణ్యత వుండదని రైతులు చెబుతున్నారు.

జిల్లాలో గురువారం నాటికి సగటు వర్షపాతం లోటు 31.4 శాతానికి పెరిగింది. వర్షపాతం లోటు 25 నుంచి 50 శాతం మధ్యవుంటే కరువు ఛాయలు వున్నట్లు ప్రభుత్వం గుర్తించాల్సివుంది. జిల్లాలోని 24 మండలాల్లో 25 నుంచి 50 శాతం మధ్య వర్షపాతం లోటు మండలాలు 12 వున్నాయి. రోలుగుంట, రావికమతం, మాడుగుల, కె.కోటపాడు, సబ్బవరం, పరవాడ, అనకాపల్లి, కోటవురట్ల, మాకవరపాలెం, మునగపాక, యలమంచిలి, ఎస్.రాయవరం మండలాల్లో 25 శాతానికి పైబడి 50 శాతం వరకు వర్షపాతం లోటువుంది. వర్షపాతం లోటు 50 శాతానికి మించి వుంటే తీవ్రమైన కరువుగా పరిగణించాల్సివుంది. అచ్యుతాపురం, నక్కపల్లి, పాయకరావుపేట, రాంబిల్లి మండలాల్లో 50 శాతానికి మించి వర్షపాతం లోటు వుంది. ఈ మండలాల్లో వరి పొలాలు ఎండిపోతున్నాయి.

జిల్లాలో 1500 ఎకరాల్లో వరి పంట ఎండినట్లు, మరో 3,500 ఎకరాల్లో పంట వాడిపోయినట్లు వ్యవసాయశాఖ గుర్తించింది. వాస్తవానికి ఇంతకు నాలుగింతల పంట ఎండిపోయిన పరిస్థితులున్నాయి. జిల్లాలో వరి సాగుకావాల్సిన 1,36,460 ఎకరాలకు 1,10,765 ఎకరాల్లో (81 శాతం) రైతులు పంట వేశారు. దీంట్లో తాండవ, రైవాడ, కోనాం, పెద్దేరు జలాశయాల కింద 75,414 ఎకరాల ఆయకట్టుకుగానూ 60,269 ఎకరాల్లో పంట నమోదైంది. ఖరీఫ్ ఆరంభం నుంచి జలాశయాల్లో సరిపడా నీరులేక శివారు ఆయకట్టుకు నీరు అందించలేకపోవడంతో వరి సాగుచేయలేని పరిస్థితి ఏర్పడింది. జలాశయాల్లో వున్న కొద్దిపాటి నీరు మిగతా 2లో..

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరిడమ్మ

దిబ్బిడిలో డయేరియా

- ఒకరు మృతి
- పలువురు ఆసుపత్రుల పాలు
- అపారిశుధ్యమే కారణం : గ్రామస్తులు

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట : మండలంలోని దిబ్బిడి గ్రామంలో వాంతులు, విరేచనాలతో గురువారం జెర్రిపోతుల దేవుళ్లు (65) మృతి చెందాడు. బుధవారం ఉదయం నుంచీ వాంతులూ, విరోచనాలూ కావడంతో కుటుంబీకులు అనకాపల్లి ఏరియా ఆసుపత్రికి ఆయన్ని తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుంచి విశాఖ కెజిహెచ్‌కు తీసుకెళ్లారు. అయినా ఫలితం లేకపోయింది. ఇదే గ్రామానికి చెందిన జాజిమొగ్గలు మరిడమ్మ వాంతులు, విరేచనాలతో అనకాపల్లి ఎన్‌టిఆర్ ఆసుపత్రిలో చేరింది. పరిస్థితి విషమించడంతో ఆమెను విశాఖ విమ్స్‌కు తరలించారు. గాడి లచ్చమ్మ చోడవరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. అద్దిపిల్లి ఝాన్సీని అనకాపల్లికి తరలించారు. గ్రామంలో పారిశుధ్యం క్షీణించడంతోనే ఈ పరిస్థితి తలెత్తిందని స్థానికులు వాపోతున్నారు.

రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు దుర్మరణం

▶ వార్త మెయిన్‌లో..

జవాన్‌పై దురుసు ప్రవర్తన కేసులో నలుగురు సస్పెన్షన్

▶ వార్త 5లో..

హెటిరో పైపులైన్ అనుమతులు రద్దు చేయాలి

▶ వార్త 8లో..

సదస్సులో మాట్లాడుతున్న సిహెచ్.నర్సింగరావు

వ్యాపార బాటలో రైల్వే

'రైలు ప్రమాదాలు - భద్రత' సదస్సులో వక్తలు వార్త మెయిన్‌లో..

83 మిలియన్ టన్నుల

లక్ష్యం దిశగా విశాఖ పోర్టు

- సరుకు రవాణాలో ఏప్రిల్ - సెప్టెంబర్ మధ్య ప్రగతి

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ పోర్టు ట్రస్ట్ (విపిటి) 2023-2024 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి 83 మిలియన్ టన్నుల కార్గో హేండ్లింగ్ (సరుకు రవాణా) లక్ష్యానికి చేరువయ్యే దిశగా పయనిస్తోంది. గత ఆర్థిక సంవత్సరం 2022-2023లో 73.75 మిలియన్ టన్నులను విపిటి చేరుకుంది. ప్రస్తుత టార్గెట్‌లో 48 మిలియన్ టన్నులను సెప్టెంబర్ నాటికే విపిటి అందుకుంది. ఇంకా మార్చి 31 వరకూ సమయం ఉన్నందున మొత్తం 83 మిలియన్ టన్నుల లక్ష్యం దిశగా అడుగులు వేస్తోంది. ఈ పోర్టులో ప్రధానంగా ఐరన్ ఓర్ ఎగుమతి, క్రూడ్ ఆయిల్ దిగుమతి జరుగుతాయి. మొత్తంగా పోర్టు ఇన్నర్, అవుటర్ హార్బర్‌లో 28 బెర్తుల వరకూ ఉన్నాయి.

విశాఖ పోర్టు

కార్యకలాపాల విస్తరణ

విశాఖ పోర్టుకు కార్గో హేండ్లింగ్ ద్వారా ఏటా రూ.500 కోట్లకు పైగానే ఆదాయం వస్తోంది. ఇటీవల కాలంలో పిపిపికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇచ్చింది. సుమారు 10 బెర్తుల వరకూ పిపిపిలో ఉన్నాయి. వైజాగ్ పోర్టు ఆసుపత్రిని రూ.261 కోట్ల అభివృద్ధి పేరుతో పిపిపికి ఇచ్చేశారు. యాంత్రీకరణ విషయాని కొస్తే ఈక్యూ 7, డబ్ల్యూక్యూ 7, 8, డబ్ల్యూక్యూ 6 ఇ మూడు బెర్తులను పోర్టు మెకనైజేషన్ చేపట్టింది. దీనికోసం రూ.655 కోట్లను కేటాయించింది. వైజాగ్ కంటైనర్ టర్మినల్ (విసిటిపిఎల్) ఫేజ్-2 ప్రాజెక్టును డిబిఎఫ్‌ఒటి విధానంలో రూ.633 కోట్లతో విస్తరించారు. కాన్వెంట్ జంక్షన్ నుంచి షీలానగర్ వరకు మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

ఆయకట్టుకు నీరు కరువు

కనిష్ట స్థాయికి సమీపిస్తుండడంతో సాగైన వరి పంటకు పూర్తిగా నీరు అందడంలేదు. దీంతో జలాశయాల ఆయకట్టులో అత్యధిక భాగం పంట ఎండిపోతోంది. వర్షాలు పడి జలాశయాల్లోకి పై నుంచి నీరు రాకపోతే జలాశయాల ప్రధాన కాలువల కింద పంటకు నీరు అందివ్వలేని పరిస్థితి రానుంది. వాస్తవానికి గరిష్టంగా నెల రోజులు, కనీసంగా 20 రోజులు వరి పంటకు నీరు అందించాల్సివుంది. ప్రస్తుతం జలాశయాల్లోవున్న నీరు మరో పది రోజులకు మించి సరిపోయేలా లేదు. ప్రస్తుతం విడిచిపెడుతున్న నీరు కూడా సరిగా కాలువల్లో ప్రవహించడంలేదు. దీనివల్ల ఎత్తైన మదుముల నుంచి పిల్ల కాలువల్లోకి నీరు పారడంలేదు.

తాండవ జలాశయ పూర్తిస్థాయి నీటి మట్టం సామర్థ్యం 380 అడుగులకుగానూ ప్రస్తుతం 351 అడుగులకు నీరు వుంది. రైవాడలో 373.77 అడుగులకు 352.79 అడుగులు, కోనాంలో 331.96 అడుగులకు 300.98 అడుగులు, పెద్దేరులో 449.18 అడుగులకు 433.93 అడుగుల నీరు వుంది. జలాశయాల నుంచి విడుదల చేసిన నీరు ప్రధాన కాలువల్లోకి ప్రవాహ వేగంతో వెళ్లకపోవడంతో శివారు ఆయకట్టుకు, ఎత్తైన పంట పొలాలకు నీరు వెళ్లడంలేదు. కొంతదూరం వెళ్లాక నీరు స్తంభించిపోతోంది. తాండవ నీటి సామర్థ్యం 380 అడుగులకు ప్రస్తుతం 351 అడుగులు వుంది. కాలువల్లోకి ఒత్తిడితో నీరు పారాలంటే జలాశయంలో 365 అడుగుల కంటే ఎక్కువ వుండాలి. కానీ ఆ స్థాయిలో జలాశయంలో నీరు లేదు. పది అడుగుల నీరు వదిలితే తాండవ డెడ్ స్టోరేజ్‌కు చేరుకుంటుంది. మిగిలిన జలాశయాల పరిస్థితీ దాదాపు తాండవలానే ఉంది. వర్షాలు పడకపోతే ప్రధాన కాలువల పక్కనున్న వరి పంటలు నీరులేక ఎండిపోనున్నాయి. కరువు పరిస్థితులు ఇంత తీవ్రంగావున్నా రైతులను ఆదుకోవాలన్న ఆలోచన ఎమ్మెల్యేల్లో ఏ కోశానా కనిపించడంలేదు.

లక్ష్యం దిశగా విశాఖ పోర్టు

గల నాలుగు లైన్ల రోడ్డును ఆరులైన్ల రహదారిగా అభివృద్ధి చేసేందుకు రూ.500 కోట్లను పోర్టు వెచ్చిస్తోంది. ఇటీవల ఇండియన్ నేవీతో వైజాగ్ పోర్టు ఔటర్ హార్బర్‌ను అభివృద్ధి చేసేందుకు ఒప్పందం చేసుకుంది. వైజాగ్ పోర్టుకు సుమారు 9500 ఎకరాలుండగా దీంట్లో 3500కుపైగా ఎకరాలు నేవీ వద్దనే ఉన్నాయి. పోర్టు ట్రస్టను అథారిటీ (విపిఎ)గా మార్చాక ఆధునికీకరణ పేరుతో పిపిపి, డిబిఎఫ్ఒటి పనులు శరవేగంగా సాగుతున్నాయి.

పోర్టు వాస్తవ కెపాసిటీ 100 మిలియన్ టన్నులు

విశాఖ పోర్టు ట్రస్ట్ (విపిటి) సరుకు రవాణా సామర్థ్యం వాస్తవానికి 100 మిలియన్ టన్నులు. 2022 నాటికే ఈ లక్ష్యాన్ని చేరుకోవాల్సి ఉన్నా ప్రైవేట్ ఆపరేటర్లు ముఖ్యంగా అదానీ వంటి కార్పొరేటర్ల దెబ్బకు పోర్టు విలవిలలాడిపోయింది. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు బొగ్గు ఆస్ట్రేలియా నుంచి విశాఖ పోర్టు ద్వారా వచ్చేది. అదానీ దీన్ని దారి మళ్లించి తన గంగవరం పోర్టుకు తీసుకెళ్లిపోవడంతో రూ.వందల కోట్లు ఆదాయానికి గండి పడింది. అంతకంటే ముందే ఈక్యూ 1 బెర్తును తీసుకుని వ్యాపారం చేయకుండా వదిలేసి పోర్టు ఆదాయానికి ఆయన దెబ్బకొట్టారు. ఇవన్నీ పోర్టు కార్గోపై నెగెటివ్ ఎఫెక్ట్ చూపాయి.

డిసెంబర్ 16న ఆంధ్రా ఫ్యాషన్ వీక్

ప్రజాశక్తి - కలెక్టరేట్ : మనిషిలోని సౌందర్యానికి మానవత్వాన్ని జోడించాలనే ఆలోచనతో హ్యూమానిటీ లీవ్స్ ఆన్ థీమ్‌తో బల్లా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 16న విశాఖ నగరంలోని నోవాటెల్ హోటల్‌లో 'ఆంధ్రా ఫ్యాషన్ వీక్– 2023' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రోగ్రాం అర్గనైజింగ్ కమిటీ ఛైర్మన్ అట్టాడ అవినాష్ తెలిపారు. విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతానికి భిన్నంగా వ్యక్తుల సౌందర్యాభిలాషకు సామాజిక సేవా దృక్పథాన్ని జోడిస్తూ విభిన్న రీతిలో ఆంధ్రా ఫ్యాషన్ వీక్‌ను రూపొందించామన్నారు. ఈ పోటీలకు ఎంపిక ప్రక్రియను నాలుగు రోజులపాటు నిర్వహించనున్నామని, అందులో భాగంగా ఈ నెల 18న విశాఖలో, 25న రాజమండ్రిలో, 26న విజయవాడలో. చివరగా డిసెంబర్ 3న మరోసారి విశాఖలో ఎంపికలు జరుగనున్నాయని తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియకు మిసెస్ ఇండియా ఇంటర్నేషనల్ 2017 అంజలి వర్మతో పాటు పలువురు ప్రముఖులు సెలెక్టర్లుగా వ్యవహరించనున్నట్లు ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు 8125396539 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఐల్లా వెల్ఫేర్ సొసైటీ ఛైర్మన్ ఐల్లా శ్రీనివాస్, అంజలి వర్మ, సామాజిక సేవాకార్యకర్త డాక్టర్ పొలిశెట్టి సునీతి, ఆంధ్రా ఫ్యాషన్ వీక్ చీఫ్ కో ఆర్డినేటర్లు మొల్లి కమల్ కుమార్, పేపకాయల శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమ బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

సక్రమంగా అమలుకాని ఆరోగ్య సురక్ష

కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న శ్రీభరత్

ప్రజాశక్తి - కలెక్టరేట్ : జగనన్న ఆరోగ్య సురక్ష సక్రమంగా అమలు కావడం లేదని టిడిపి విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ ఎం.శ్రీభరత్ అన్నారు. టిడిపి కార్యాలయంలో గురువారం ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్ట్, ఎంవివిఎస్.మూర్తి ట్రస్ట్, జిమ్‌సర్, గీతం దంత వైద్య కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో కళ్లద్దాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, పార్టీ దక్షిణ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండి బాబ్జీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ భరత్ మాట్లాడుతూ జగనన్న సురక్ష క్యాంపుల్లో నర్సులు రోగులను పరీక్షించి మందులు ఇస్తున్నారని, డాక్టర్లు మాత్రం ఎక్కడా కనిపించడం లేదని అన్నారు. గీతం ఆసుపత్రి ఆధ్వర్యంలో కరోనాకు ముందు 130 మెడికల్ క్యాంపులు నిర్వహించినట్లు తెలిపారు.

మురళి కుటుంబాన్ని ఆదుకోవాలి : సిఐటియు

నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు, మృతుని కుటుంబీకులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : తమిళనాడులోని కాంచీపురం ముగ్ధ షోరూంలో మరణించిన విశాఖపట్నానికి చెందిన మురళీకృష్ణ కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు వై.రాజు డిమాండ్ చేశారు. గురువారం ఎల్ఐసి దరి అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లిపురానికి చెందిన మురళీకృష్ణ ఉపాధి కోసం కాంచీపురం ముగ్ధ షోరూమ్‌లో క్యాషియర్‌గా పనిచేయడానికి వెళ్లాడని, ఆయనకు నెలకు రూ.50 వేలు జీతం ఇస్తామని చెప్పారని తెలిపారు. అక్కడ పనిచేస్తూ మురళి మృతిచెందినా యాజమాన్యం బాధిత కుటుంబానికి నష్టపరిహారం చెల్లించలేదన్నారు. పోస్టుమార్టం ఫైనల్ రిపోర్ట్ కూడా ఇవ్వలేదన్నారు. మృతిపై అనేక అనుమానాలు ఉన్నాయని పలువురు చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ విషయంపై విశాఖపట్నం పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయగా ఆయన స్పందించి టూ టౌన్ పోలీసులను వెంటనే కేసు నమోదు చేయాలని ఆదేశించారన్నారు. అయినప్పటికీ స్థానిక పోలీసులు కేసు నమోదు చేయలేదని తెలిపారు. అందుకు నిరసనగా తాము ఇలా ఆందోళన చేపట్టామన్నారు. కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు ఎం.సుబ్బారావు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు కె.నర్సింగరావు, హోటల్ కార్మికుల సంఘం నాయకులు ఎర్రిబాబు, రామారావు, డివైఎఫ్ఐ స్థానిక నాయకులు గణేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

11న తెలుగువీరలేవరా విజయోత్సవ సభ

చంద్రబాబుతో బివి.రామ్

ప్రజాశక్తి - కలెక్టరేట్ : తెలుగు శక్తి నేతృత్వంలో ఇటీవల విడుదలై మంచి ప్రజాధరణ పొందిన 'తెలుగువీరలేవరా – బాబు కోసం కదలిరా' ఆడియో సాంగ్ విజయోత్సవ సభను ఈ నెల 11న నిర్వహిస్తున్నామని సంస్థ అధ్యక్షులు బివి.రామ్ తెలిపారు. గురువారం నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనివారం ఉదయం 10 గంటలకు అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో తెలుగువీరలేవరా – బాబు కోసం కదలిరా విజయోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా హైదరాబాద్‌లో ఆవిష్కరింపజేసినట్లు తెలిపారు. గడచిన నాలుగున్నర సంవత్సరాలలో జగన్మోహన్ రెడ్డి కొనసాగిస్తున్న అరాచక పాలన, అన్ని వర్గాల వారికీ చేసిన అన్యాయం, మహిళలకు భద్రత కరువు తదితర అంశాలను తెలుగువీరలేవరా ఆడియోలో ఉత్తేజవంతమైన పాట రూపంలో రూపొందించిన విషయాన్ని చంద్రబాబు మెచ్చుకున్నారన్నారు. విజయోత్సవ సభలో తెలుగుదేశం, జనసేన, కమ్యూనిస్టు పార్టీలు, లోకసత్తాతో పాటు పలు ప్రజాసంఘాలు కూడా పాల్గొనబోతున్నాయన్నారు.

నేడు విశాఖ జిల్లా ప్రగతిపై సదస్సు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ సంయుక్తంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు ఆంధ్ర విశ్వవిద్యాలయం అలుమ్ని హాల్‌లో 'ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి – విశాఖపట్నం జిల్లా ప్రగతి' అన్న అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వివిధ రంగాల్లోని నిష్ణాతులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తారని పేర్కొన్నారు. సదస్సును జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

కెజిహెచ్‌లో నీటి కొరత

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రదాయినిగా, పేదల వైద్యాలయంగా పేరుపొందిన కెజిహెచ్‌లో నీటి కొరతతో రోగులు, రోగుల సహాయకులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం..సుబ్బారావు, మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కె.చంద్రశేఖర్ తెలిపారు. ఈ మేరకు వారు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. తాగునీరుతో పాటు మల మూత్ర విసర్జన సమయంలో అవసరమైన నీటిని కూడా రోగులు, వారి సహాయకులు బయట నుంచి కొనుగోలు చేసి తెచ్చుకునే పరిస్థితి నెలకొందన్నారు. గతంలో ఎప్పుడూ ఈ దుస్థితి లేదని గుర్తుచేసుకున్నారు. అధికారులు స్పందించాలని కోరారు.

బాదంతో మేలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : దీపావళి సమీపిస్తున్న వేళ ఇస్తున్న బహుమతిలో పోషకాలు కలిగిన బాదంను జోడించాలని ప్రముఖ న్యూట్రిషన్ వెల్‌నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి కోరారు. గురువారం బీచ్ రోడ్డులోని ఓ హోటల్‌లో జరిగిన అవగాహనా సదస్సులో ఆమె మాట్లాడారు. ఆలోచనాత్మకంగా ఎంచుకున్న బహుమతులు బంధాలను బలోపేతం చేస్తాయన్నారు.

జివిఎంసి అభివృద్ధి పనుల పరిశీలన

ఎంవిపి.కాలనీ : విశాఖ నగరంలో జివిఎంసి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఇతర దేశాల నగరాలకు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని అమెరికాలోని కార్మెల్ సిటీ మేయర్ జేమ్స్ బ్రైనార్డ్ పేర్కొన్నారు. గురువారం ఆయన విశాఖ నగరంలోగల జివిఎంసి అభివృద్ధి ప్రాజెక్టులను జివిఎంసి అదనపు కమిషనర్లు ఎస్ఎస్.వర్మ, డాక్టర్ వి.సన్యాసిరావులతో కలిసి సందర్శించారు. ఈ సందర్శనా పర్యటనలో ముందుగా ముడసర్లోవలోగల ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్రాజెక్ట్, కాపులుప్పాడలోగల వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ను, ఎండాడ వద్దగల ఆర్ఆర్ఆర్ సెంటర్‌ను, ఒన్ టౌన్‌లోగల రాస్ హిల్ చర్చిని సందర్శించారు.

IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.P.29/2023

Between:
Nelli Sadanandam,
S/o. Sri N. Ramulu,
D.No.19-169/3, Ramnagar,
Manchiryala, Adilabad,
Telangana-504 208 and
Presently Residing at
Sridevi Apartments,
Car Shed area, P.M. Palem,
Visakhapatnam 530041
....Petitioner
And:
Smt. Ankula Bharathi & others
...Respondents

GENERAL NOTICE

The public are hereby informed that the above petitioner filed the above I.P to declare him as an insolvent and the matter stands posted to **15-11-2023** for hearing. So the public are hereby informed that anybody have any objections can be raised in the above case and appear before the Hon'ble Court on the said date either in person or through an Advocate at **10:30A.M.**, as otherwise the matter will be proceed further.

PILLA RAMA RAO
Advocate,
Visakhapatnam,
Cell: 9398014737.

IN THE HON'BLE COURT OF THE V ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.1841/2022

Between:
CANARA BANK,
Dabagardens Branch,
Visakhapatnam, Rep. by its
Branch Manager ... Plaintiff
And:
Ammu Keerthi etc ,...Defendants

SUMMONS

To,
D-1 : Ammu Keerthi,
W/o. Srikanth, D.No.50-24-10,
TPT Colony, Seethammadhara,
Visakhapatnam.
D-2 : Ammu Srikanth,
S/o. Ram Prasad,
D.No.50-24-10, TPT Colony,
Seethammadhara,
Visakhapatnam.

Take notice that the abovenamed plaintiff has instituted the above suit against you for recovery of an amount of **Rs.1,95,386-05ps** with interest and costs and the said case is posted to **24-11-2023** for your appearance as such you are required to appear before the Hon'ble Court on **24-11-2023** at **10:30 A.M.**, either personally or through pleader, failing which the same will be determined in your absence.

(As per the Orders of the Hon'ble Court)
C.V.S.L. RAJU,
Advocate for Plaintiff,
Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE cum M.A.C.T, AT: VISAKHAPATNAM
M.O.P. 908/2022

Between :
Smt. Vegi Venkata Lakshmi
& others ...Petitioners
And:
Aniket Tagore & 2 others
...Respondents

NOTICE

To,
R-1: Aniket Tagore,
S/o. Bhupendra Singh,
aged about 22 years,
R/at INLIVING Complex,
Dega Vihar, Viman Nagar,
Near Kakani Nagar,
Visakhapatnam-9
R-2: Smt. Seema Rani,
W/o. Bhupendra Singh,
aged about 50 years, Rest-do-

Please take notice that the above named petitioners herein has filed the above M.O.P. against you and other respondents claiming compensation and the matter stands posted to **27-11-2023** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **27-11-2023** at **10:30 A.M.** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
PURREY APPA RAO,
Advocate, Visakhapatnam,

ప్రారంభానికి నోచని అంగన్‌వాడీ భవనం

- పదేళ్ల కిందట శంకుస్థాపన
- చుట్టూ పేరుకుపోయిన పిచ్చిమొక్కలు
- పాడవుతున్న కిటికీలు

ప్రజాశక్తి-పద్మనాభం : మండలంలోని పెంట గ్రామంలో పదేళ్ల క్రితం శంకుస్థాపనచేసి, నిర్మించిన భవనం నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు. 2013 డిసెంబర్ 23న అప్పటి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అంగన్‌వాడీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణానికి రూ.4.25 లక్షలతో అంచనా విలువ వేశారు. తర్వాత భవన నిర్మాణం పూర్తయి, రంగులు వేశారు. భవనానికి ఇరువైపులా సిసి రోడ్డు కూడా వేశారు. విద్యుత్ సౌకర్యం మాత్రం కల్పించలేదు. భవన నిర్మాణం పూర్తయి ఇన్నేళ్లు కావడంతో కిటికీలు పాడవుతున్నాయి. వాటికి ఏర్పాటుచేసిన అద్దాలు పగిలిపోయాయి. భవనం చుట్టూ తుప్పలు దట్టంగా పెరిగాయి. భవనం గ్రామానికి దూరంగా ఉండుట వల్ల అసాంఘిక కార్యకలాపాలు చోటుచేసుకుంటున్నాయి. ఇటువంటి భవనాలు మండలంలో సుమారు ఐదు ఉన్నట్లు సమాచారం. తయారైన భవనాలను ఐసిడిఎస్‌కు మండల ఇంజినీరింగ్ శాఖ అధికారులు అప్పగించలేదని తెలుస్తోంది. బిల్లుల చెల్లింపులో జాప్యంతోనే ఈ పరిస్థితి ఉన్నట్లు సమాచారం. భవనాలు నిర్మించి వినియోగంలోకి తేకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ప్రజాధనం వృథా చేయడం తప్ప వినియోగంలోకి తేవడంలో శ్రద్ధ లేదని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఇలా విడిచిపెట్టేసిన భవనాలను గుర్తించి వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

పెంట గ్రామంలో నిర్మించి ప్రారంభంకాకుండా ఉన్న అంగన్‌వాడీ భవనం

మందులు పంపిణీ చేస్తున్న కోరాడ రాజబాబు

జిమ్‌సర్ ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్ట్, ఎంవిపిఎస్ మూర్తి ట్రస్ట్, రుషికొండ జిమ్‌సర్ గీతం దంత వైద్య కళాశాల ఆధ్వర్యాన జివిఎంసి నాలుగో వార్డు కె.నగరపాలెంలో గురువారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి కోరాడ రాజబాబు ఈ శిబిరాన్ని ప్రారంభించారు. వివిధ విభాగాల వైద్య నిపుణులు వైద్య పరీక్షలు చేసి, మందులు అందించారు. వార్డు పార్టీ అధ్యక్షులు పాసి నరసింగరావు, నాయకులు బోర బంగారురెడ్డి, గరికిన ఎల్లయ్య, కారి అప్పారావు, చీపుళ్ళ శ్రీను, పాసి త్రినాథ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సింహగిరిపై పోలీస్ అవుట్ పోస్ట్

ప్రజాశక్తి-సింహాచలం : సింహగిరిపై తాత్కాలిక అవుట్ పోస్టును గురువారం దేవస్థానం ఇఒ సింగల శ్రీనివాసమూర్తి, ట్రస్టు బోర్డు సభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ, ఈ అవుట్ పోస్టు వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఉంటుందన్నారు. దీని స్థానంలో త్వరలో పూర్తిస్థాయి నిర్మాణం చేపడతామని చెప్పారు. పార్కింగ్ స్థలాన్ని పరిశీలించి త్వరలో ట్రాఫిక్ కష్టాలు తొలగే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు బోర్డు సభ్యులు గంట్ల శ్రీనుబాబు, గోపాలపట్నం సిఐ, ఎస్ఐ, దేవస్థానం ఇంజినీరింగ్ అధికారులు, పాల్గొన్నారు.

వ్యాపారాలకు విశాఖ అనుకూలం

ప్రజాశక్తి - ఆరిలోవ : వ్యాపార రంగానికి విశాఖ ఎంతో అనుకూలమైన నగరం అని మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. ఆరిలోవ బాలాజీనగర్‌లో ఎస్-ఎస్‌కెఎంఎల్ జ్యూయలరీ దుకాణాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ఆరిలోవలో మొట్ట మొదటిసారిగా ప్రారంభించిన బంగారు దుకాణం మరింత అభివృద్ధి చెంది, కొంతమందికి ఉపాధి కల్పించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షాపు యజమాని బి.రమణ కుటుంబీకులు, ఆరిలోవ సిఐ సోమశేఖర్, వైసిపి నాయకులు గొలగాని శ్రీనివాసరావు, బోని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళా మార్ట్‌ను సందర్శించిన డిఆర్‌డిఎ అధికారులు

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండలం స్వయం సహాయక సంఘాల సొంత నిధులతో ఏర్పాటుచేసుకున్న మహిళా మార్ట్‌ను డిఆర్‌డిఎ రూరల్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ బి.రామశేఖర్, సెర్ప్ సిఇఒ ఇంతియాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ, కార్పొరేట్ మార్ట్‌లకు దీటుగా మహిళా మార్ట్‌లను అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. స్వయం ఉపాధి కోసం ఇటువంటి మార్ట్‌లను ప్రవేశపెట్టి మహిళలకు చేయూతనిస్తోందన్నారు. రాష్ట్రంలోనే సొంత భవనంలో మహిళా మార్ట్‌ను ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. కష్టమర్లతో ఏవిధంగా మాట్లాడాలో వివరించారు. నాణ్యమైన సరుకులను డిస్కౌంట్ రేట్లకే అందించి కష్టమర్లను ఆకట్టుకోవాలని చెప్పారు. మార్ట్ నిర్వహణ గురించి అధికారులకు డిఆర్‌డిఎ పీడీ శోభారాణి వివరించారు. అనంతరం మార్ట్ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో కె.సత్యంనాయుడు, ఆనందపురం ఎంపిడిఒ లవరాజు, ఎపిఎంలు నాగభూషణం, రంగారావు, డిఆర్‌డిఎ అధికారులు వైదేహి, శ్రీనివాసరావు, డ్వాక్రా సిఐలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు

మహిళా మార్ట్‌లో పరిశీలిస్తున్న అధికారులు

శ్రీకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ నరసింగరావు

ప్రజాశక్తి -తగరపువలస : ఆంధ్రా యూనివర్సిటీ ఈ నెల 8వ తేదీన విడుదల చేసిన నాలుగో సెమిస్టర్ ఫలితాల్లో చిట్టివలస బొగ్గు రోడ్డులో ఉన్న శ్రీకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు కళాశాల చైర్మన్ బి.నరసింగరావు తెలిపారు. ఈ మేరకు కళాశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గురువారం అభినందించారు. ఎం.లోహితకు 9.43, ఎన్.శైలజకు 9.10 పాయింట్లు రాగా, మరో 23 మంది 8 పాయింట్లు పైబడి వచ్చినట్లు చైర్మన్ తెలిపారు. వీరిని చైర్మన్‌తో పాటు ప్రిన్సిపల్ జె.సతీష్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ కె.చిట్టిరెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

సింహగిరి వర్తకులకు సహకారం :ఇఒ

ప్రజాశక్తి-సింహాచలం: సింహగిరిపై ఎన్నో ఏళ్లుగా వ్యాపారాలు సాగిస్తున్న వర్తకులకు దేవస్థానం పూర్తిగా సహకరిస్తుందని ఇఒ శ్రీనివాసమూర్తి తెలిపారు. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా తొలగిస్తున్న షాపులకు బదులుగా నిర్మాణం చేపట్టే దుకాణాల కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇఒ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ, గతంలో మాదిరిగా కాకుండా వలయాకారంలో షాపుల నిర్మాణాలకు ఇంజినీరింగ్ అధికారులు నమూనా తయారుచేశారని, దాని ప్రకారం నిర్మాణం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ సిబ్బంది, ట్రస్టు బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి- పద్మనాభం : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని గ్రంథాలయ అధికారి వి.నాగరాజు కోరారు. ఈ నెల 15 నుంచి 20వ తేదీ వరకు వారోత్సవాలు జరుగుతాయని తెలిపారు. దీనిలో భాగంగా 15వ తేదీన పుస్తక ప్రదర్శన, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, 16వ తేదీన స్వాతంత్ర్య ఉద్యమాలపై ప్రసంగాలు, 17న చిత్రలేఖన, పరుగు పందాలు, 18న మ్యూజికల్ చైర్, 19న మహిళా దినోత్సవం, రంగోలి పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. 20న ముగింపు కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

నేరాలు ఘోరాలు

21 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-కొత్తకోట:అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి సుమారు 21 కేజీల గంజాయితో పాటు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు కొత్తకోట సిఐ సయ్యద్ ఇలియాస్ మహ్మద్ తెలిపారు. గురువారం ఆయన తెలిపిన కథనం మేరకు... బుధవారం సాయంత్రం కొత్తకోట బస్ స్టాండ్ వద్ద తమిళనాడు రాష్ట్రం కాంచీపురం జిల్లా చెయ్యూరు మండలం సున్నంపట్టి గ్రామానికి చెందిన వినోత్ దాస్, అల్లూరు జిల్లా దుబ్రిగూడ మండలం సువ్వా గ్రామానికి చెందిన కిరణ్ రాజ్ అనుమానస్పదంగా సంచరిస్తున్నారు. ఈ ఇద్దరు రెండు సంచులలో గంజాయిని తరలించేందుకు సిద్ధంగా ఉండగా ముందస్తు సమాచారం మేరకు కొత్తకోట ఎస్ఐ కె.లక్ష్మణరావు సిబ్బందితో దాడి చేసి పట్టు కున్నారన్నారు. వీరి నుంచి 21 కేజీల గంజాయితో పాటు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని అదుపులోకి తీసుకున్నట్లు సిఐ చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం చోడవరం కోర్టు కు తరలించామని సిఐ వివరించారు.

వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని డిఎల్ పురం గ్రామానికి చెందిన పి.సింహాచలం (35) ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ విభూషణరావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, గ్రామానికి చెందిన సింహాచలం తుని మండలం లోవ కొత్తూరు ప్రాంతానికి చెందిన విమలతో 15 ఏళ్ల నుండి సహజీవనం సాగిస్తున్నారు. వీరికి 12 ఏళ్ల వయస్సు గల పాప ఉంది. గత మూడు ఏళ్ల నుండి సింహాచలం, విమల మధ్య విభేదాలు చోటు చేసుకోవడంతో విమల వదిలి వెళ్లిపోయింది. పాప ను తనకు అప్పగించాలని పలుమార్లు గ్రామ పెద్దలతో తగువు పెట్టించి. సింహాచలం మానసికంగా ఆందోళనకు గురై, మద్యానికి బానిస అయ్యాడు. ఈ మేరకు బుధవారం రాత్రి ఇంటి వద్ద ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు .

8 లీటర్ల నాటుసారా స్వాధీనం

ప్రజాశక్తి - మాడుగుల: నాటు సారా తయారీ జరుగుతుందనే ముందస్తు సమాచారంతో దాడి చేసి 8 లీటర్ల నాటు సారాతో ఇద్దరిని అరెస్టు చేసినట్లు మాడుగుల స్పెషల్ ఇన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ ఎస్.సింహాద్రి తెలిపారు. మండల శివారు గ్రామం ఎల్.గదబపీధి లో నాటు సారా తయారీ చేస్తున్న స్థావరంపై ఎస్ఈబి సిబ్బందితో దాడి చేశారు, వంతల దేవుడు, వంతల నాగరాజులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 8 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు సిఐ సింహాద్రి తెలిపారు. బెల్లం పులుపు 900 లీటర్ల ధ్వంసం చేసినట్లు ఆయన తెలిపారు.

ఓటరు నమోదుపై అవగాహన

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ఓటరు నమోదుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఓటు హక్కు ప్రాధాన్యతను విజయనగరం జిల్లా భోగాపురం తహశీల్దార్ సిహెచ్.బంగారురాజు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.మురళీకృష్ణ, డైరెక్టర్ ఎ.చంద్రశేఖర్, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం - ప్రజా పక్షం
ప్రజాశక్తి దినపత్రిక విలేకర్లు కావలెను

ప్రజాశక్తి దినపత్రికలో పనిచేసేందుకు క్రింది తెలిపిన కేంద్రాల్లో విలేకర్లు కావలెను.

అర్హత : ఇంటర్ ఉత్తీర్ణత, జర్నలిజంపై ఆసక్తి, సమస్యల పట్ల అవగాహన

-: విలేకరులు కావలసిన ప్రాంతాలు :-

అగనంపూడి, కూర్మన్నపాలెం, పూర్ణామార్కెట్, వన్‌టౌన్, అల్లిపురం, సాగర్‌నగర్, డాబాగార్డెన్స్, మద్దిలపాలెం, సిరిపురం, ఎ.యు., క్రైం రిపోర్టర్, జిల్లా పరిషత్, రాంపురం, ఎన్ఎడి జంక్షన్, కంచరపాలెం, పెదగంట్యాడ, అనకాపల్లి రూరల్

ఇంటర్వ్యూ : తేది 14-11-2023 మంగళవారం ఉదయం 10 గంటలకు

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు : 94900 99125, 94915 70765

ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయం : ప్లాట్ నెం.3 'జె' బ్లాక్, ఇండస్ట్రియల్ పార్క్, వడ్లపూడి, ఆటోనగర్, విశాఖపట్నం-46

ప్రజా రక్షణ భేరి విజయవంతానికి ప్రచారం

ప్రజాశక్తి-యంత్రాంగం

విజయవాడలో ఈ నెల 15న సిపిఎం చేపట్టిన ప్రజా రక్షణ భేరి యాత్ర సభను జయప్రదం చేయాలని కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యాన గురువారం ప్రచారం నిర్వహించారు. పోస్టర్ల ఆవిష్కరణ, కరపత్రాల పంపిణీ చేశారు.

తగరపువలస: స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా పార్టీ జోన్ అధ్యక్షులు ఆర్ఎస్ఎన్.మూర్తి మాట్లాడుతూ, రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బిజెపిని, ఆ పార్టీకి కొమ్ము కాసే పార్టీలను ఓడించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధ, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సిపిఎంను బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిఐటియు నాయకులు రవ్వ నరసింగరావు, నీలాపు రాము తదితరులు పాల్గొన్నారు

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్ఎస్ఎన్.మూర్తి తదితరులు

ములగాడ : సిపిఎం ప్రజారక్షణ భేరి ర్యాలీలో పాల్గొనే రెడ్ షర్ట్ వాలంటీర్ల శిక్షణ 62వ వార్డు పరిధి దుర్గానగర్ గ్రౌండ్‌లో గురువారం ప్రారంభమైంది. ఈ శిక్షణను డివైఎఫ్ఐ విశాఖ జిల్లా అధ్యక్షులు యుఎస్ఎన్.రాజు ప్రారంభించారు. వాలంటీర్లకు డివైఎఫ్ఐ జిల్లా నాయకులు శ్రావణ్, ఎస్.వాసు, వి.సాయి కవాతు శిక్షణ ఇచ్చారు. సిపిఎం మల్కాపురం జోన్ కార్యదర్శి పి.పైడిరాజు మాట్లాడుతూ, సిపిఎం బస్సుయాత్ర ముగింపు సభ రోజున విజయవాడలో జరిగే మహాప్రదర్శనలో వేలాది రెడ్ షర్టు వాలంటీర్లు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మల్కాపురంజోన్ నాయకులు ఆర్.లక్ష్మణమూర్తి, పెంటారావు, ఎల్.కృష్ణ, అర్జునరావు, బి.జగ్గనాయుడు, డి.రాజేష్, జి.నరేష్, లెనిన్ తదితర్లు పాల్గొన్నారు.

సింహాచలం: సిపిఎం గోపాలపట్నం జోన్ కమిటీ ఆధ్వర్యాన సింహాచలం సంతలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.వెంకటరావు, ముద్దాడ వరప్రసాద్, పార్టీ సానుభూతిపరులు, నాయకులు పాల్గొన్నారు.

పౌర గ్రంథాలయంలో క్విజ్ పోటీలు

ప్రజాశక్తి-సీతమ్మధార : పౌర గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు చదువుతున్న విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ సభ్యులే కాకుండా బివికె, ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. వర్తమాన అంశాలు, చరిత్ర, ఆర్థిక, విజ్ఞాన, రాజ్యాంగ, భూగోళ శాస్త్రాలలోని విషయాలపై 60 ప్రశ్నలు అడిగారు. 60 మంది పాల్గొన్నారు. విజేతలకు గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఈ నెల 14వ తేదీన బహుమతులు ప్రదానం చేయనున్నట్లు లైబ్రేరియన్ దుర్గారాణి చెప్పారు. క్విజ్ మాస్టర్‌గా డాక్టర్ డివి.సూర్యారావు వ్యవహరించారు.

కారా మాస్టారి కథలు - సమాలోచన

ప్రజాశక్తి-సీతమ్మధార : పౌరగ్రంథాలయంలో 'కాళీపట్నం రామారావు కథలు-సమాలోచన' సాహిత్యసభను నిర్వహించారు. ఈ సభలో అరసం ప్రధాన కార్యదర్శి ఉప్పల అప్పలరాజు మాట్లాడుతూ, ఇది కాళీపట్నం రామారావు (కారా మాస్టారు) శతజయంతి సంవత్సరమని తెలిపారు. కారామాస్టారు ఎక్కువకాలం విశాఖలోనే లెక్కలు మాస్టారుగా పనిచేస్తూ, ఎన్నోకథలు ఇక్కడే రాశారని చెప్పారు. అందువల్ల తొలిగా అరసం విశాఖశాఖ ఈ సభను నిర్వహిస్తోందని తెలిపారు. కారా సాహిత్య జీవితం గురించి డాక్టర్ డివి సూర్యారావు వివరిస్తూ కారాకథలు ఎంత ఉన్నతమైనవో ఆయన వ్యక్తిత్వం కూడా అంత ఉన్నతమైనదని కొనియాడారు. ఆచార్య వెలమల సిమ్మన్న మాట్లాడుతూ, కారా రచనలు, ఆయన చిత్రించిన జీవనచిత్రాలు ఎంతోఅరుదైనవని, పాత్రలు మాట్లాడే జీవభాష, ప్రాంతీయ పలుకుబడులు, కథలలోని విషయాలు, సామాన్యమానవుల జీవితాలను కళ్లకు కడతాయని కొనియాడారు. ఈ సభలో మేడామస్తాన్ రెడ్డి, శేఖరమంత్రి ప్రభాకర్, అడపా రామకృష్ణ, డాక్టర్ మాటూరి శ్రీనివాస్ కారాతో వారికున్న అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అరసం కార్యదర్శి పి.శ్యామసుందర్, డాక్టర్ క్షేత్రపాలరెడ్డి, ఎస్.మురళి, పివి రాజు, బొట్ట అప్పారావు పల్లా జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బాణసంచా విక్రయాలకు అనుమతి లేకుంటే చర్యలు

ప్రజాశక్తి -ములగాడ : బాణసంచా విక్రయాలకు అనుమతులు తప్పనిసరి అని మల్కాపురం సిఐ జిడి.బాబు స్పష్టంచేశారు. కోరమండల్ వాకర్స్ పార్కులో బాణసంచా విక్రయదారులకు భద్రతపై పలు సూచనలిచ్చారు. ఇసుక, డిసిపి సిలిండర్, షాపు షాపునకు మధ్యలో దూరం పాటించాలని చెప్పారు. అనుమతులు లేకుండా విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కిల్లాడి

ప్రజాశక్తి-పెందుర్తి : జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పెందుర్తి ప్రాంతానికి చెందిన కిల్లాడి అప్పలరాజుయాదవ్‌ను నియమిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాక వెంగళరావు, రాష్ట్ర ఇన్‌ఛార్జి ఎనకాల నూకాలమ్మ ఉత్తర్వులు వెలువరించారు. ఇటీవల జరిగిన ఉత్తరాంధ్ర జిల్లాల బీసీ సంక్షేమ సంఘం నాయకులు సమావేశంలో నియామక పత్రాన్ని కిల్లాడి అప్పలరాజు యాదవ్‌కు అందజేశారు. పెందుర్తి ప్రాంతంలో రాజకీయ సేవతో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలను అప్పలరాజుయాదవ్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ, తన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయాదవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో సంఘం అభ్యున్నతికి పూర్తిస్థాయిలో పనిచేస్తానని చెప్పారు.

ఘర్‌ఘర్ కెసిసి అభియాన్‌పై అవగాహన

ప్రజాశక్తి-పద్మనాభం : మండలంలోని రెడ్డిపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం పరిధిలో ఉన్న తునివలస గ్రామ సచివాలయంలో గురువారం బీమిలి డిసిసిబి బ్యాంకు, నాబార్డు ఆధ్వర్యాన ఘర్ ఘర్ అభియాన్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచి మేనేజర్ బి.వెంకట్, ఫీల్డు అధికారి వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ బ్యాంకులో పొదుపు ఖాతాలు ప్రారంభించుకోవచ్చని తెలిపారు. డిజిటల్ బ్యాంకింగ్‌పై అవగాహన కలిపించారు. ఈ కార్యక్రమములో తునివలస ఎంపిటిసి సభ్యులు సూర్యనారాయణ, వైసిపి సీనియర్ నాయకులు బి.బంగారప్పడు, సొసైటీ కార్యదర్శి ఎం.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ నిర్వాసితులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి -గాజువాక : స్టీల్‌ప్లాంట్ నిర్మాణంలో ఇళ్లు, భూములు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరుతూ ఉక్కు నిర్వాసితుల సంఘం ఆధ్వర్యాన పెదగంట్యాడ గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా నిర్వాసిత సంఘం నాయకులు పులి రమణారెడ్డి, యెల్లేటి శ్రీనివాసరావు మాట్లాడుతూ, పెదగంట్యాడ, గంగవరం, వడ్లపూడి, అగనంపూడి గ్రామాల నిర్వాసితులు ఉక్కు ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలన్నారు. నిర్వాసిత ఆర్.కార్డుదారులకు శాశ్వత ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో మంత్రి గోపీనారాయణ, సిమ్మసిరి శ్రీను, కణితి అప్పలరాజు, నమ్మి రమణ, అప్పారావు, మొల్లి రమణ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న నిర్వాసిత సంఘం నాయకులు

డాక్టర్ మల్లేశ్వరరావును అభినందిస్తున్న గీతం అధ్యక్షులు శ్రీభరత్

గీతం వైద్యునికి అభినందన

ప్రజాశక్తి-మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్) జనరల్ సర్జరీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జెఎన్.మల్లేశ్వరరావు ఈ ఏడాది జరిగిన నీట్ సూపర్ స్పెషాలిటీ పరీక్షలో జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరిచి 118వ ర్యాంక్‌ను సాధించారు. గీతం వైద్యుని ప్రతిభను గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ గురువారం అభినందించారు. వైద్య వృత్తిలో ఉన్నత ప్రమాణాలను సాధించడంతో పాటు అట్టడుగు వర్గాల వారికి సేవలందించాలని సూచించారు.

గీతం బిజినెస్ స్కూల్ విద్యార్థుల జి-బజార్

ప్రజాశక్తి-మధురవాడ : ఎమ్‌బిఎ, బిబిఎమ్ తదితర కోర్సులు అభ్యసించే మేనేజ్‌మెంట్ విద్యార్థులలో వాణిజ్య నైపుణ్యాలను పెంచడానికి, చిన్నపాటి వ్యాపారాలలో మెలకువలను అర్థం చేసుకోవడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యాన గురువారం జి-బజార్ పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు స్వయంగా రూపొందించిన గృహ అలంకరణ వస్తువులు, గ్రీటింగ్ కార్డులు, ఫోటోఫ్రేమ్‌లతో పాటు వివిధ ఫుడ్ స్టాళ్లను జి-బజార్‌లో ఏర్పాటుచేశారు. గీతం ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు జి-బజార్‌ను ప్రారంభించి మాట్లాడారు. తరగతి గదిలో నేర్చుకున్న విద్యతో పాటు వాస్తవిక ప్రపంచంలో వ్యాపార లావాదేవీలు జరిగే తీరుతెన్నులను లోతుగా అర్థం చేసుకోవడానికి ఈ తరహా జి-బజార్‌లు ఉపయోగపడతాయన్నారు. విద్యార్థి దశలో స్వయంగా వ్యాపార సూత్రాలను అర్థం చేసుకోవడం వల్ల నాణ్యతా ప్రమాణాలు, మార్కెటింగ్, ధరల నిర్ణయం, కొనుగోలుదారుల ఆసక్తి, అభిరుచి తెలుసుకునే వీలుకలుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గీతం వెంచర్ డవలప్‌మెంట్ సెంటర్ ఛైర్మన్ డాక్టర్ ఐ.బంగారురాజు, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ పీజీకోర్సుల విభాగం డిప్యూటీ డైరెక్టర్ ప్రొఫెసర్ పి.మంజుశ్రీ సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు.

వ్యాక్సిన్లపై అపోహలు వద్దు

కిమ్స్ ఐకాన్ డాక్టర్ మనోజ్‌కుమార్

ప్రజాశక్తి- గాజువాక : వ్యాక్సిన్లపై అపోహలు వద్దని షీలా నగర్ కిమ్స్ ఐకాన్ హాస్పిటల్ పిల్లల వైద్యులు డాక్టర్ మనోజ్ కుమార్ తెలిపారు. వ్యాక్సిన్లపై ప్రజల్లో అవగాహన రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వ్యాక్సిన్లను తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎటువంటి ప్రమాదమూ ఉండదని తెలిపారు. ఎన్నో క్లినికల్ ట్రయల్స్‌ను నిర్వహించిన తర్వాతే ప్రజలకు అందుబాటులోకి వస్తుందని చెప్పారు.

ప్రాణాలకు ప్రమాదమైన వ్యాధుల నుంచి కాపాడుకోవడానికి 200 సంవత్సరాల నుంచి వ్యాక్సిన్లను ఉపయోగిస్తున్నారని తెలిపారు. వ్యాక్సిన్లను కనిపెట్టకపోతే చాలా మంది మృత్యువాతపడేవారని పేర్కొన్నారు. గతంలో పోలియో, స్మాల్ పాక్స్ వంటి వ్యాధులకు వ్యాక్సిన్లు లేని కారణంగా చాలా మంది ప్రాణాలను కోల్పోయారని గుర్తుచేశారు. ఐదేళ్లలోపు పిల్లల మరణాలు సింహభాగం వ్యాక్సిన్ల ద్వారా నివారించగల అంటువ్యాధుల వల్లే సంభవిస్తున్నాయని తెలిపారు. ఈ ప్రాణాంతక ఇన్ఫెక్షన్ల నుంచి రోగనిరోధక శక్తిని, రక్షణను అందించేందుకు సకాలంలో తీసుకునే టీకాలు సహాయపడతాయని చెప్పారు.

పిల్లలకు టీకాలు వేయడం తల్లిదండ్రులు తప్పనిసరిగా తీసుకోవాల్సిన కర్తవ్యం అని తెలిపారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - ఆరిలోవ, సీతమ్మధార : జివిఎంసి 9వ వార్డు పరిధి విశాలాక్షినగర్ పరిధి షిరిడీ సాయిబాబా వెటర్నరీ కాలనీ, సంజయ్‌గాంధీ కాలనీ, కైలాసగిరి తదితర ప్రాంతాలలో పలు అభివృద్ధి పనులకు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ, వార్డు కార్పొరేటర్ కోరుకొండ స్వాతి దాస్‌తో కలిసి మేయర్ గొలగాని హరివెంకటకుమారి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, షిరిడి సాయి బాబా వెటర్నరీ కాలనీలో రూ.85 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పైపులైన్ల పొడిగింపు పనులకు, సంజయ్‌గాంధీ కాలనీలో సుమారు రూ.37.46 లక్షలతో సామాజిక భవనం, హనుమంతవాక కూడలి నుంచి సింహగిరి కాలనీ వరకు రూ.48.71 లక్షలతో కాలువల మరమ్మత్తులు, నూతన కాలువల నిర్మాణానికి, కైలాసగిరి బీచ్ వద్ద సుమారు రూ.37.90 లక్షలతో బస్ షెల్టర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి అధికారులు, వైసిపి వార్డు ఇన్‌ఛార్జి ఉమ్మిడి దాసు, మోహన్‌రెడ్డి, మరిశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీతమ్మధార : జివిఎంసి 44వ వార్డు పరిధి రామచంద్రనగర్‌లో రూ.80 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు, పలు అభివృద్ధి పనులకు జివిఎంసి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు సమక్షంలో ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కెకె.రాజు మాట్లాడుతూ, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. వార్డుల్లో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఇ రమణమ్మ, 44వ వార్డు నాయకులు సీతారాములు, దుర్గాప్రసాద్, సన్యాసిరావు, కన్నప్పడు, మహేష్, రాజు, గోపి, వెంకట్, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న మేయర్ గొలగాని, ఎంపీ ఎంవివి

ఘనంగా జిల్లా స్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్

ప్రజాశక్తి-కశింకోట

జిల్లా విద్యాశాఖ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి ఆధ్వర్యంలో 31వ జాతీయ బాలల సైన్సు కాంగ్రెస్ – 2023 జిల్లా స్థాయి పోటీలు స్థానిక డిపియన్ బాలుర హైస్కూల్‌లో గురువారం నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లాలోని అన్ని యాజమాన్యాలకు చెందిన ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల నుండి 270 ప్రాజెక్టులు వచ్చాయి. ఆరోగ్యం, సంక్షేమం కోసం పర్యావరణాన్ని అర్థం చేసుకోవడం అనేది ప్రధానాంశంగా అయిదు ఉప అంశములలో పోటీలు నిర్వహించారు. విద్యార్థులు చేపట్టిన ప్రాజెక్టులు ఆకట్టుకునేటట్లు, ఆలోచనలను రేకెత్తించేటట్లు ఉన్నాయి. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను, శాస్త్రీయ దృక్పథాన్ని, సైన్సు పట్ల విద్యార్థులలో ఆసక్తిని ప్రతిబింబేటట్లు ప్రాజెక్టులను ప్రదర్శించారు. గైడ్ టీచర్స్ మార్గదర్శకత్వంలో విద్యార్థులు సమస్యల సాధనకు పరిష్కారాలను చూపుతూ ప్రాజెక్టులు చేపట్టారు. అనంతరం నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవంలో జిల్లా విద్యాశాఖాధికారిని ఎం.వెంకటలక్ష్మమ్మ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గెలుపు, ఓటములతో నిమిత్తం లేకుండా ఈ పోటీలలో పాల్గొనడం వలన విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు, అభిరుచులు కలుగుతాయని, వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడాని ఇటువంటి పోటీలు మంచి వేదికలని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లా కో-ఆర్డినేటర్ పి.రాజారావు మాట్లాడుతూ వచ్చిన ప్రాజెక్ట్‌లలో అత్యుత్తమైన 7 ప్రాజెక్టులను ఎంపిక చేశామని, వాటిని ఈ నెల 29, 30 తేదీలలో విజయవాడలోని కేయల్ యూనివర్సిటీలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామని చెప్పారు. కార్యక్రమంలో ఎంఇఒ సూర్యనారాయణ మూర్తి, పాఠశాల హెచ్ఎం ఎమ్ఆర్‌వి అప్పారావు, మురళీ మోహన్ పట్నాయక్ కాళిదాస్, స్వాతి, సౌజన్య, మాధురి, ఎవి.రాజగోపాల్, వి.సుజాత, మాధవి లక్ష్మి, వివి.గిరి, సూర్యనారాయణ, బియస్.మూర్తి, పివిఆర్.ప్రభాకర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

విజేత విద్యార్థులతో డిఇఒ వెంకటలక్ష్మమ్మ, ఉపాధ్యాయులు

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి ప్రదీపా

ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి- అనకాపల్లి : ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రదీపా సూచించారు. లీగల్ సర్వీసెస్ డే సందర్భంగా హిమశేఖర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. మహిళలకు రక్షణగా అనేక చట్టాలు ఉన్నాయని, 498ఎ వంటి పది చట్టాలను వివరించారు. రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థి దశలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. న్యాయవాదులు భరత లక్ష్మి, కుమారి, నాగేంద్ర దేవి, లీల, కళాశాల ప్రిన్సిపల్ పరమేష్, అధ్యాపకులు శ్రీధర్ పాల్గొన్నారు.

గిరిజన గ్రామాలపై డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు నిర్లక్ష్యాన్ని వ్యతిరేకిస్తూ, ఆయనకు ఓటు వేసినందుకు చెప్పులతో కొట్టుకుంటూ నిరసన తెలుపుతున్న గిరిజనులు (ఫైల్‌ఫోటో)

డిప్యూటీ సిఎం బూడివి సిగ్గుమాలిన చర్యలు

ప్రజాశక్తి-దేవరాపల్లి

సిపిఎం నుండి వైసిపిలో చేరినట్లు ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలునాయుడు ప్రకటించి సిగ్గుమాలిన చర్యలకు పూనుకున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న, మండల కార్యదర్శి బిటి.దొర గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బూడి ముత్యాలునాయుడు సొంత మండలంలోని వాలాబు పంచాయతీలో గత పంచాయతీ ఎన్నికల్లో వైసిపి బలపర్చిన అభ్యర్థిని గిరిజనులు చిత్తుగా ఓడించారని తెలిపారు. అంతే కాకుండా తమ పంచాయితీలో గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని సిపిఎం ఆధ్వర్యాన గిరిజనులు పలు ఆందోళనలు చేశారని, అసెంబ్లీ ఎన్నికల్లో బూడి ముత్యాలు నాయుడుకు ఓట్లు వేసి తప్పు చేశామని ఈ పంచాయితీకి చెందిన గిరిజనులు చెప్పులతో కొట్టుకుంటూ మండల కేంద్రంలో నిరసన తెలియజేశారని గుర్తు చేశారు. గిరిజన గ్రామాలకు ఉపముఖ్యమంత్రి చేసింది ఏమిటేక కోడాపల్లి, రామన్నపాలెం గ్రామాలకు చెందిన అమాయక గిరిజనులను రోడ్డు వేస్తామని చెప్పి గురువారం తన క్యాంపు కార్యాలయానికి పిలిపించుకొని వైసిపి కండువాలు కప్పి, సిపిఎం నుండి వైసిపిలో చేరినట్లు ప్రకటించడం దారుణమన్నారు. బూడి ముత్యాలునాయుడు ఇంతటి సిగ్గుమాలిన పని చేయడాన్ని వెంకన్న, దొర తీవ్రంగా ఖండించారు.

అధికారులతో ప్రచారం సిగ్గుచేటు

ప్రజాశక్తి-అనకాపల్లి : ముఖ్యమంత్రి, మంత్రులు, అధికార పార్టీ నాయకులు ప్రభుత్వం గురించి ఎన్ని గొప్పలైనా చెప్పుకోవచ్చుని, ఎవరికీ అభ్యంతరం ఉండదని, అయితే మళ్లీ జగన్ పాలన కావాలని అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులతో చెప్పించడం ఏమిటని, వారు వైసిపి కార్యకర్తలా అని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బుద్ద నాగజగదీశ్వరరావు ప్రశ్నించారు. స్థానిక పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మళ్లీ జగన్ ఎందుకు కావాలి కార్యక్రమాన్ని ప్రచారం చేయడానికి గ్రామాల్లో పంచాయతీరాజ్ శాఖ విస్తరణాధికారిణి, పట్టణాలలో డిప్యూటీ కమిషనర్ మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్‌లను ప్రభుత్వం నోడల్ అధికారులుగా నియమించడం సిగ్గుచేటన్నారు. ఇది ప్రభుత్వ కార్యక్రమమా? పార్టీ కార్యక్రమమా? అని ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఫ్లెక్సీలు, జెండాలు, ఏకపక్షంగా తొలగించడం, వైసిపి జెండాలు ఫ్లెక్సీలు మాత్రమే ఉండే విధంగా అధికారి యంత్రం పనిచేయడం సిగ్గుమాలిన చర్యని మండిపడ్డారు. విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు కడిమిశెట్టి నరసింగరావు, నడిపల్లి గణేశ్వరరావు పాల్గొన్నారు.

జవాన్‌పై దురుసుగా ప్రవర్తించిన

నలుగురు పోలీసులు సస్పెన్షన్

మాట్లాడుతున్న డిఐజి హరికృష్ణ, చిత్రంలో ఎస్‌పి మురళీకృష్ణ

ప్రజాశక్తి -అనకాపల్లి

ఆర్మీ జవాన్‌పై దురుసుగా ప్రవర్తించిన నలుగురు పోలీసులను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు విశాఖ రేంజ్ డీఐజీ హరికృష్ణ, అనకాపల్లి జిల్లా ఎస్పీ మురళీకృష్ణ తెలిపారు. స్థానిక పోలీస్ గెస్ట్ హౌస్‌లో గురువారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 7న పరవాడ పోలీస్ స్టేషన్ సిబ్బంది బి.శోభ, ఎం.ముత్యాల నాయుడు కలిసి పోలీస్ యూనిఫామ్‌లో పరవాడ సంతబయలు జంక్షన్ వద్ద దిశా యాప్ డౌన్లోడ్ కార్యక్రమం చేపట్టారని తెలిపారు. ఆ సమయంలో ఎలమంచిలి మండలం రేగుపాలెం గ్రామానికి చెందిన ఇండియన్ ఆర్మీలో నాయక్‌గా పని చేస్తున్న సయ్యద్ అలీముల్లాను పోలీసులు మొబైల్ ఫోన్లలో దిశ యాప్ డౌన్లోడ్ చేయమని కోరగా డౌన్లోడ్ చేసి వచ్చిన ఓటిపి నెంబర్ చెప్పమన్నారని, దీంతో ఆర్మీ ఉద్యోగి ఓటిపి ఎందుకు నోట్ చేసుకుంటున్నారని, అసలు మీరు పోలీసులేనా లేదా దొంగపోలీసులా, మీ ఐడి కార్డు చూపించమని కోరినట్లు తెలిపారు. దీనికి ఆగ్రహించిన పోలీస్ సిబ్బంది అతనిని పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లడానికి ప్రయత్నించగా, సదరు వ్యక్తి పెనుగులాడి తానేమీ తప్పు చేయలేదు పోలీస్ స్టేషన్‌కు రానని ప్రతిఘటించారని పేర్కొన్నారు. దీంతో మరో ఇద్దరు పోలీసులను రప్పించి నలుగురు పోలీసులు కలిసి సదరు వ్యక్తిని బలవంతంగా ఆటోలో ఎక్కించి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లేందుకు ప్రయత్నించారని తెలిపారు. కొంతమంది వీడియోలో ఆ సంఘటనను చిత్రీకరించారన్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే అనకాపల్లి జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ ఆర్మీ ఉద్యోగిని పిలిపించి విషయం తెలుసుకుని, పై నలుగురు పోలీస్ సిబ్బందిని ఆర్మ్ రిజర్వ్‌కు అటాచ్ చేయడం జరిగిందని చెప్పారు. ఈ సంఘటనపై డిజిపి ఆదేశాల మేరకు నలుగురు పోలీస్ సిబ్బందిని విధుల నుండి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఇటువంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా అనకాపల్లి జిల్లా పోలీసులకు ఉత్తర్వులు ఇచ్చామని పేర్కొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది

ఆయుర్వేదంపై అవగాహన ర్యాలీలు

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని తాళ్ళపాలెం, కన్నూరుపాలెం గ్రామాల్లో ఆయుర్వేద వైద్య అధికారి లావణ్య ఆధ్వర్యంలో గురువారం ఆయుర్వేదంపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్య సిబ్బంది సలహాలు సూచనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో తాళ్ళపాలెం పిహెచ్‌సి వైద్య అధికారి షలేమియా, వైద్య సిబ్బంది సిహెచ్.శివ యోగా శిక్షకులు ఆర్ శ్రీను, పి సన్యాసి నాయుడు, హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు రామ్ ప్రసాద్ పాల్గొన్నారు. గీత పాఠశాలలో విద్యార్థులకు ఆయుర్వేదంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ యస్ అన్నరావు పాల్గొన్నారు.

బి.కింతాడలో శ్రమదానం

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని బోయిలకింతాడ గ్రామంలో తెలుగు రైతు ఆర్గనైజింగ్ సెక్రటరీ కడిమి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక దుర్గాదేవి అమ్మవారి దేవస్థానం నుంచి ఊర్లో వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న తుప్పలును, చెట్లను రైతులందరి సహకారంతో తొలగించారు. ఈ కార్యక్రమంలో బుగత రమణ, గళ్ళ అప్పారావు, నారం శెట్టి అచ్చం నాయుడు, గంజి రామారావు, బుగత శ్రీను, చిన్న శ్రీను, బొగత దేవుడు, అప్పారావు, అన్నం రమణ, కొమర వెంకటరమణ పాల్గొన్నారు.

ప్రజా రక్షణ భేరిపై ప్రచారం

ప్రచారం చేస్తున్న ప్రభావతి, సత్యవతి తదితరులు

ప్రజాశక్తి- సబ్బవరం

ప్రజా రక్షణ భేరి పేరుతో ఈ నెల15న విజయవాడలో నిర్వహించనున్న బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరుతూ సీపీఎం మండల కార్యదర్శి ఉప్పాడ సత్యవతి ఆధ్వర్యంలో గురువారం కరపత్ర ప్రచారం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బి.ప్రభావతి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు.

పోస్టర్ విడుదల

అచ్యుతాపురం : అసమానతలు లేని సమగ్ర అభివృద్ధి కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 15న విజయవాడలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని అచ్యుతాపురంలో గురువారం సిపిఎం నాయకులు చేతుల మీదుగా గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ ఆర్. రాము మాట్లాడుతూ విజయవాడలో జరిగే బహిరంగ సభకు రైతులు, కూలీలు, కార్మికులు, ఉద్యోగులు అధిక సంఖ్య లో హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కర్రి అప్పారావు, కె సోము నాయుడు, సత్తిబాబు, కోటి, అప్పారావు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

వైసిపి కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొల్లిమల్ల

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : వైసీపీ బుచ్చయ్యపేట మండల అధ్యక్షునిగా సుదీర్ఘకాలం నుండి పని చేస్తున్న మండలంలోని పెదమదీన గ్రామానికి చెందిన కొల్లిమల్ల అచ్చంనాయుడు వైసిపి కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. 40 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్న కొల్లిమల్ల కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో, సుదీర్ఘకాలం కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా పనిచేశారు. అనంతరం వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీ అభ్యున్నతికి, బలోపేతానికి కొల్లమల్ల పని చేస్తూ వస్తున్నారు. వైసిపి రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన శాసనసభ్యులు కరణం ధర్మశ్రీకి, ముఖ్య నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

కుల, మత, వర్గాలకు అతీతంగా సంక్షేమ పథకాలు

రాష్ట్ర మంత్రులు బూడి, పీడిక, ధర్మాన

వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రి పీడిక రాజన్న దొర తదితరులు

ప్రజాశక్తి-అనకాపల్లి

దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా సంక్షేమ పథకాలను కుల, మత, వర్గాలకు అతీతంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందని ఉపముఖ్య మంత్రులు బూడి ముత్యాలనాయుడు, పీడిక రాజన్నదొర, రాష్ట్ర మంత్రి ధర్మాన ప్రసాదరావు తెలిపారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో గురువారం రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ అధ్యక్షతన వైసిపి సామాజిక సాధికార బస్సు యాత్ర ముగింపు బహిరంగ నిర్వహించారు. ఇందులో పాల్గొన్న మంత్రులు మాట్లాడుతూ జగనే తిరిగి ఎందుకు కావాలి అనేదానికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. 2014-19 మధ్య టిడిపి పాలనలో సామాజిక న్యాయం చచ్చిపోయిందన్నారు. చంద్రబాబు మాయ మాటలతో ప్రజలను మోసగించినందుకే నేడు చిప్ప కూడు తింటున్నాడని, మళ్లీ అధికారం కోసం కల్లబొల్లి హామీలు ఇస్తున్నారని ఆరోపించారు.

ముందుగా వైసిపి ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మారేడుపూడి నుంచి భారీ ప్రదర్శనగా కసింకోట మండలం తేగాడ గ్రామం చేరుకుని అక్కడ జగనన్న గృహాలను, రైతు భరోసా కేంద్రం, సచివాలయం, వెల్నెస్ సెంటర్లను ప్రారంభించారు. సామాజిక సాధికార యాత్ర ముగింపు సందర్భంగా పైలాన్ ఆవిష్కరించారు. అనంతరం అనకాపల్లి సభ ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ బివి.సత్యవతి, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ఎమ్మెల్యేలు గొల్ల బాబూరావు, పెట్ల ఉమా శంకర్, అదీప్ రాజు, వైసిపి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, నాయకులు దంతులూరి దిలీప్ కుమార్, గొల్లవిల్లి శ్రీనివాసరావు, జెడ్పీ వైస్ చైర్పర్సన్ బీసీ సత్యవతి, జెడ్పిటిసిలు, ఎంపిపిలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వంలోనే వెనుకబడిన వర్గాలకు న్యాయం

కశింకోట : రాష్ట్రంలో వెనకబడిన వర్గాలకు న్యాయం చేసింది వైసిపి ప్రభుత్వమేనని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. కసింకోటలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన నాలుగున్నరేళ్లగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు ఆర్థికంగా చేయూతనిచ్చినట్లు చెప్పారు. సమావేశంలో మంత్రి గుడివాడ అమర్నాథ్, వైసిపి నేత వైవి సుబ్బారెడ్డి, ఎంపీ సత్యవతి ఇతర నాయకులు పాల్గొన్నారు.

బస్సు యాత్రకు మద్దతుగా బైకు ర్యాలీ

పరవాడ : అనకాపల్లిలో జరిగిన వైసిపి బస్సు యాత్రకు మద్దతుగా గొన్న హేమచంద్ నాయుడు ఆధ్వర్యంలో సుమారు 100 బైకులతో యువకులు పరవాడ మండలం గొన్నవానిపాలెం నుండి లంకెలపాలెం జంక్షన్ మీదుగా అనకాపల్లి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. లంకెలపాలెం వద్ద స్థానిక ఎమ్మెల్యే అదీప్‌రాజ్, హేమ్‌చంద్ నాయుడు బండి వెనక కూర్చుని కొంత దూరం ఈ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.

గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

వంట గ్యాస్ కనెక్షన్లు పంపిణీ

ప్రజాశక్తి-చోడవరం : ప్రధానమంత్రి ఉజ్వలయోజన పథకం ద్వారా ఉచిత వంట గ్యాస్ కలెక్షన్లను స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ గురువారం తన కార్యాలయంలో మహిళలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మహిళలకు కేంద్ర ప్రభుత్వం ద్వారా గ్యాస్ ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. సుమారు 6000 రూపాయలు విలువగల 250 కనెక్షన్లు మహిళలకు అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ డీలర్ విజయబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, ఒరుగంటి నెహ్రూ, బండి శ్రీను, దేవరపల్లి సత్య లబ్ధిదారులు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ రక్తపరీక్ష చేయించుకోవాలి

ప్రజాశక్తి-అచ్యుతాపురం : ప్రతి ఒక్కరూ రక్తపరీక్ష చేయించుకోవాలని చౌడపల్లి గ్రామ సర్పంచ్ గండి బోయిన భాను వెంకట్ చెప్పారు. చౌడపల్లి గ్రామ సచివాలయ ఆవరణలో గురువారం లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందించాలన్నారు. లింక్ వర్కర్స్ స్కీమ్ సూపర్ వైజర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ హెచ్ఐవి స్థితిని తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో సచివాలయ, వైద్య సిబ్బంది, వాలంటీర్స్, అంగన్వాడీ, టీచర్స్, లింక్ వర్కర్ యమ్ సరస్వతి పాల్గొన్నారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి -కశింకోట : కశింకోట శాఖ గ్రంథాలయంలో ఈనెల 14 నుండి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు శాఖ గ్రంథాలయం అధికారి వరలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 14 న గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం, 15న పుస్తకాల ప్రదర్శన, మ్యూజికల్ చైర్ పోటీలు, 16న పద్యాలు, చిత్రలేఖనం పోటీలు, 17న వ్యాసరచన, 18న చదరంగం, క్విజ్ పోటీలు, 19న కోలాటం పోటీలు, 20 ముగింపు, బహుమతులు ప్రదానం ఉంటుందని పేర్కొన్నారు.

'జగనన్న ఎందుకు కావాలి' ప్రారంభం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : ఏపీకి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని గురువారం పూడిమడక గ్రామంలో ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సచివాలయ ఆవరణలో వైసిపి పతకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఏపీకి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం గురించి కార్యకర్తలకు ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి ఎల్ రాంబాబు, సర్పంచ్ చేపల సుహాసిని వెంకటరమణ, వైసిపి నాయకులు దేశంశెట్టి శంకర్రావు, పి.వాసురాజు, నిర్మాల కుమార్, కోన బుజ్జి, కె విమల నాయుడు, ఎం సూర్యనారాయణ, చేపల శ్రీరాములు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేటను కరువు మండలంగా ప్రకటించాలి

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, పంటలు నష్టపోయిన రైతులకు సత్వరమే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని జనసేన పార్టీ చోడవరం నియోజకవర్గ ఇన్చార్జి పివిఎస్ఎన్ రాజు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని కేపి.అగ్రహారంలో ఎండిపోయిన వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయానికి ప్రభుత్వం 9 గంటల కరెంటు సరఫరా చేయకపోవడంతో రైతాంగం మరింత నష్టం పోయారన్నారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు 9 గంటల కరెంటును నిరంతరాయంగా అందించాలని కోరారు. కష్టాల్లో ఉన్న రైతులకు చెరుకు బకాయిలను చెల్లించకుండా సామాజిక సాధికార బస్సు యాత్రలతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు డిఎస్ నాయుడు, తుమ్మపాల రమేష్, గుండు గణేష్, రామ్మూర్తి, సాయి, అరుణ్, మంత్రి నాయుడు, బలిజ మహారాజు, గూనూరు మూలు నాయుడు, కర్రి రమేష్, అల్లం రామఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు స్టేషన్‌లో జనసేన నాయకులు

జనసేన నాయకుల ముందస్తు అరెస్టు

అనకాపల్లి : వైసిపి సామాజిక సాధికార యాత్ర సందర్భంగా జనసేన నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని, సుగర్ ఫ్యాక్టరీలను ఆధునికీకరిస్తామని గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీపై సమాధానం చెప్పి సభ నిర్వహించాలని, లేదంటే అడ్డుకుంటామని జనసేన నాయకులు హెచ్చరించిన నేపథ్యంలో ఈ అరెస్టులకు పూనుకున్నారు. జనసేన నాయకులు దూలం గోపి, మళ్ల శ్రీనును అరెస్టు చేసే చోడవరం పోలీస్ స్టేషన్‌కు, తాడి రామకృష్ణ, తాడి శాంతి కుమారి, బర్నికాన రాము, తాకాశీ సత్ సత్యం దొర, గంగుపాం జగదీశ్‌ను అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

వైసిపిది దొంగల యాత్ర : పీలా

అనకాపల్లి : వైసిపి మంత్రులు చేస్తున్నది ఇసుక, గ్రావెల్, భూములు దోచే దొంగల యాత్ర అని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. గురువారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించకుండా మంత్రులకు యాత్రలు చేసే నైతిక హక్కు లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మాధంశెట్టి నీలబాబు, మళ్ల సురేంద్ర, కాయల మురళి, సబ్బవరపు గణేష్, పోలారపు త్రినాధ్ పాల్గొన్నారు.

మిడ్డేమీల్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వరలక్ష్మి

మాట్లాడుతున్న వరలక్ష్మి

ప్రజాశక్తి-రాంబిల్లి : మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గూనూరు వరలక్ష్మి డిమాండ్ చేశారు. మండలంలోని దిమిలి పరిసర గ్రామాల్లో పాఠశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలల్లో పిల్లలకు బాత్‌రూమ్స్ లేవని, వాష్ రూమ్‌కి వెళ్లాలంటే పొలాల్లోకి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మిడ్డేమీల్స్‌కు వంట షెడ్లు లేకపోవడంతో వంట చేయడానికి కార్మికులు చాలా ఇబ్బంది పడుతున్నారని, ఇంటి దగ్గరే వంట చేసుకుని తీసుకురావలసిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. రకరకాల మెనోల పేరుతో మధ్యాహ్న భోజన కార్మికులపై పనిభారం పెంచుతున్నారన్నారు. పాఠశాలల విలీనం పేరుతో వేలాది మంది కార్మికులను ఇంటికి పంపించారని వాపోయారు. ప్రతి స్కూల్లో గ్యాస్ పొయ్యి మీద వంట చేయాలని ఒత్తిడి చేస్తున్నారని, పెరిగిన గ్యాస్ ధరలకు అనుగుణంగా బడ్జెట్ పెంచకపోతే ఎలా చేస్తారని ప్రశ్నించారు. కనీసం పాఠశాలల్లో నీటి సదుపాయం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, వేతనాలు పెంచాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జి దేముడు నాయుడు, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ప్రజాశక్తి-అచ్యుతాపురం : గత ఎన్నికలలో మత్స్యకారులకు వైసిపి ఇచ్చిన హామీలను అమలు చేయాలని జనసేన పార్టీ నాయకుడు తోడపిల్లి అప్పారావు డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ జిల్లా మంత్రి గుడివాడ అమర్నాథ్, వైసీపీ జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ వీటిపై స్పందించాలని కోరారు. ఏపీఐఐసీ పైపు లైన్ నిర్మాణ సమయంలో మత్స్యకారులు చేపట్టిన ఉద్యమానికి నాయకత్వం వహించి పూడిమడక మత్స్యకారులతో అనేక ప్రజా ఉద్యమాలు చేయించారని, ఆ సమయంలో తమపై కేసులు నమోదు కాగా ఉద్యమాలు చేయించిన నాయకులు అధికారంలోకి వచ్చి రాజకీయంగా లబ్ధి పొందారని ఆరోపించారు. తీరా అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను మరిచి మోసం చేశారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని వాకపల్లి గ్రామంలో సమర్థ సద్గురు సాయినాథ ఆలయ నిర్మాణ ధర్మకర్త మళ్ల జగన్నాథరావు ఆధ్వర్యంలో గురువారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వైద్యులు కంటి వెలుగు కార్యక్రమం ద్వారా 87 మంది కంటి రోగులను పరీక్షలు చేశారు. వారిలో 30 మందికి కంటి ఆపరేషన్‌కు ఎంపిక చేసినట్లు క్యాంపు డిప్యూటీ మేనేజర్ ఎం అరుణ్ కుమార్ తెలిపారు. కంటి ఆపరేషన్‌కు ఎంపికైన వారిని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి బస్సులో తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో తురువోలు సాయిరాం, శంకర్ ఫౌండేషన్ ఆఫీసర్ హరిచందన, క్యాంప్ కోఆర్డినేటర్ అశ్విని కుమార్, నర్సింగ్ స్టాఫ్ అమల పాల్గొన్నారు.

విదేశీ వర్సిటీల్లో ఉన్నత విద్యపై అవగాహన

ప్రజాశక్తి-అనకాపల్లి : విదేశాలలోని విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యపై స్థానిక డైట్ కళాశాలలో గురువారం ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యాన అవగాహన సదస్సు నిర్వహించారు. 18 సంవత్సరాల నుండి ఉన్నత విద్యను అభ్యసించడానికి విద్యార్థులకు సహాయం చేసే "స్టడీ కనెక్ట్" సంస్థతో కలిసి ఈ సెషన్ ఏర్పాటు చేశారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ విదేశాల్లో విద్యను ఖర్చుతో కూడుకున్న వ్యవహారంగా భావించడం అసంబద్ధమన్నారు. యూఎస్ఏ, యూకే, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, జర్మనీ, ఇటలీ, ఫ్రాన్స్, డెన్మార్క్, ఫిన్లాండ్ దేశాలలోని విశ్వవిద్యాలయాల్లో ఫీజులు, ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు. ఫిన్‌లాండ్, మాల్టా మొదలైన దేశాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్‌కు గీతం వంటి భారతీయ ప్రీమియం విశ్వవిద్యాలయాలలో పోస్ట్-గ్రాడ్యుయేషన్‌కు ఎంత ఖర్చు అవుతుందో అంతే ఖర్చవుతుందని వెల్లడించారు. కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ సరైన అవగాహన లేక చాలామంది విద్యార్థులు విదేశీ విద్యను గురించి ఆలోచించడం మానేశారన్నారు. ఈ సదస్సులో ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంఠరావు, డీన్ అకడమిక్స్ డాక్టర్ కె.పార్వతి, అసోసియేట్ డీన్ అకడమిక్స్ ఎ.కృష్ణ నాగ్ పాల్గొన్నారు.

గొన్న సలహాదారు వెంకటరమేష్‌కు అభినందనలు

అవార్డు అందుకుంటున్న రమేష్

ప్రజాశక్తి - పరవాడ : మండలంలోని ఏడుమెట్ల మర్రిపాలెంలో ఉన్న గొన్న విద్యా సంస్థల న లహా దా రు డై న పి.వెంకట రమేష్‌కి టైమ్స్ గ్రూప్ వారిచే ఢిల్లీలో ఎడ్యుకేషన్ ఇన్ ది ఫీల్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ అనే బిరుదు లభించిన నేపథ్యంలో గురువారం ఆయన్ను కళాశాలలో అభినందించారు. ఈ సందర్భంగా గొన్న కళాశాల సెక్రటరీ గొన్న హెమ్ చంద్‌నాయుడు మాట్లాడుతూ విద్యా కార్యక్రమాలు, వ్యూహాలను రూపొందించడంలో వెంకట రమేష్ మార్గదర్శకత్వం, నైపుణ్యం అమూల్యమైనవి కొనియాడారు. గొన్న కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పిఎస్ఎన్ మూర్తి, విభాగ అధిపతులు, ఆచార్యులు అభినందనలు తెలిపారు.

రోడ్డు విస్తరణపై సందిగ్ధం

- 50 అడుగులకే పరిమితం చేయాలి : వ్యాపారులు
- కనీసం 60 అడుగులు వేస్తాం: అధికారులు
- ఇరువురి మధ్య వాదనలు
- అర్ధాంతరంగా నిలిచిన సమావేశం

ప్రజాశక్తి -కొత్తకోట:రావికమతం మండలం మేజర్ పంచాయితీ కొత్తకోట మెయిన్ రోడ్డు విస్తరణ పనులపై సందిగ్ధం నెలకొంది. ఆక్రమణల దారులు, వ్యాపారులు, అధికార్ల మధ్య ఇప్పటికి సుమారు 20 మార్లు సమావేశాలు జరిగినా కొలిక్కి రాలేదు.దీంతో విస్తరణ పనులు జరగ లేదు. చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆదేశాలను సైతం అమలు చేయలేని దుస్థితి లో అధికారులు ఉన్నారు. 20 వేలకు పైగా జనాభా కలిగి చుట్టూ సుమారు మరో 20 గ్రామాల ప్రజలకు రాకపోకలు సాగించే బిఎన్ రోడ్డు విస్తరణకు నోచుకోని దుస్థితి నెలకొంది. భీమునిపట్నం-నర్సీపట్నం రహదారిలో కొత్తకోట మేజర్ పంచాయితీ పరిధిలో రోడ్డు మరీ ఇరుగ్గా ఉంది. రెండు వాహనాలు: "ఎదురెదురుగా తప్పుకోలేని పరిస్థితి ఉంది. 15 ఏళ్ల కిందట కొత్తకోటకు సమీప అన్ని గ్రామాలలో 70 అడుగుల మేర విస్తరణ పనులు జరిగాయి. అప్పట్లో కూడా కొత్తకోటలో విస్తరణ పనులు నిలిచిపోయాయి. ప్రస్తుతం చోడవరం మండలం గంధవరం నుంచి రోలుగుంట మండలం వెలంకాయల పాలెం వరకూ న్యూడెవలప్ మెంట్ బ్యాంకు నిధులు రూ. 102 కోట్ల నిధులు మంజూరు కాగా అన్ని గ్రామాలలో విస్తరణ పనులు జరుగుతున్నాయి. కొత్తకోటలో 100 అడుగుల మేర విస్తరణ చేపట్టాలని పంచాయితీ తీర్మానం చేశారు వ్యాపారులు, భవన యజమానుల ఒత్తిడి మేరకు 80 అడుగులకు కుదించారు. ఈ మేరకు మార్కింగ్ కూడా ఇచ్చారు. వ్యాపారులు మాత్రం 50 అడుగులకు పరిమితం చేయాలని లేకుంటే ఇప్పటి మాదిరిగానే ఉంచాలంటూ పట్టుబట్టి విస్తరణ పనులను అడ్డుకుంటున్నారు. పలు దపాలుగా గ్రామ నాయకులు, ఆర్అండ్‌బి, రెవెన్యూ అధికారులు సమావేశాలు నిర్వహించి వారిని ఒప్పించాలన్న ప్రయత్నాలు ఫలించలేదు. గురువారం కూడా మరో స్థానిక పంచాయితీ కార్యాలయంలో జరిగిన ఆర్ అండ్ బి ఏఈ జయరాజ్, పంచాయితీ పెద్దలు ఎంతగా వివరించినప్పటికీ 50 అడుగులకే పరిమితం చేయాలంటూ వ్యాపారులు, కనీసం 60 అడుగులు చేస్తామని అధికార్ల మధ్య వాదనలు జరిగాయి. దీంతో ఈ సమావేశమూ అర్ధాంతరంగానే ముగిసింది.

సమావేశమైన అధికారులు, వ్యాపారులు

విచారిస్తున్న ఆర్‌డిఒ జయరాం

క్వారీపై ఆర్‌డిఒ విచారణ

ప్రజాశక్తి -కొత్తకోట:రావికమతం మండలం జెడ్. బెన్నవరం గ్రానైట్ క్వారీ ఘటనపై నర్సీపట్నం ఆర్డీవో హెచ్‌వి జయరాం గురువారం విచారణ చేపట్టారు. జెడ్.బెన్నవరం రెవెన్యూ పరిధిలో కొండపై నిర్వహిస్తోన్న బ్లాక్ గ్రానైట్ క్వారీ నిర్వాహకులు క్వారీ పరిసరాల్లో కొప్పాక నాయుడు తదితర పలువురు రైతులకు చెందిన జిరాయితీ భూముల్లో క్వారీ వ్యర్థాలను వేయడంతో వరి, జీడి మామిడి ఇతర పంటలు ఆ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. క్వారీ నిర్వాహకుల ఆగడాలతో రైతులు పలుమార్లు క్వారీ నిర్వాహకులను హెచ్చరించినా పట్టించుకోక పోవడంతో ఆగ్రహించిన రైతులు క్వారీ వాహనాలను ఇటీవల అడ్డుకున్నారు. రైతులు, క్వారీ నిర్వాహకులు పరస్పర ఫిర్యాదుల మేరకు ఆర్డీవో జయరాం గురువారం ఇరువర్గాలను విచారించారు. నివేదికను జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామని ఆర్‌డివో జయరాం ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహేశ్వరరావు, ఆర్ఐ చిన్నబాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న ఎంపిపి

బేస్‌బాల్ ఎంపికలు ప్రారంభం

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:నర్సీపట్నం మండలం వేములపూడి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గురువారం ఉమ్మడి విశాఖ బేస్‌బాల్ ఎంపికలను నర్సీపట్నం ఎంపిపి సుర్ల రాజేశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు, వైసిపి సీనియర్ నాయకులు బోళెం నరసింహమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎఫ్‌పిఒ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-గొలుగొండ: మండల కేంద్రంలో గురువారం జీడి మామిడి రైతు ఉత్పత్తిదారుల సంస్థ(ఎఫ్‌పిఒ) నూతన కార్యవర్గం ఎన్నికైంది. ఆర్.లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ ఎన్నికలోల ఎఫ్‌పిఓ అధ్యక్షులుగా కె.రామారావు, ఉపాధ్యక్షులుగా ఆర్.శివ, సెక్రటరీగా జి.నూకరాజు, జాయింట్ సెక్రటరీగా జి.లక్ష్మీ, కోశాధికారిగా ఎస్.శ్రీరామ్మూర్తితో పాటు పది మంది డైరెక్టర్లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం మంగా, సీసీ నాగేశ్వరరావు, అకౌంటెంట్ రాజేశ్వరి, ఎఫ్‌పిఒ మెంబర్లు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ సభ్యులు

కాఫీ నగదు చెల్లింపులో జాప్యం

ప్రజాశక్తి - చింతపల్లి: గిరి రైతులు నిర్మించుకున్న కాఫీ కల్లాలకు కాఫీ బోర్డు నగదు జమ చేయడంలో జాప్యం ఎందుకు చేస్తుందని సిపిఐ ఎర్ర బొమ్మల ఎంపిటీసీ సభ్యుడు సెగ్గె సత్తిబాబు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ, గిరి రైతులను ఆర్థికంగా ఆదుకునే క్రమంలో భాగంగా కాఫీ రైతులకు సంబంధించి కాఫీ కల్లాలు (400 అడుగుల) నిర్మించుకున్న రైతులకు 22,500 రూపాయలు చెల్లిస్తామన్న కాఫీ బోర్డ్ యాజమాన్యం ఇదే క్రమంలో గత ఏడాది ఒక్కొక్క రైతుకు 225 చొప్పున కాఫ మొక్కలు సరఫరా చేసిన కాఫీ బోర్డు అందుకు సంబంధించిన నగదును కూడా రైతులకు జమ చేయలేదన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ రవిబాబు

బాణసంచా దుకాణాల కేటాయింపు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:నర్సీపట్నంలో బాణా సంచా దుకాణాలకు గురువారం మున్సిపల్ కార్యాలయంలో డ్రా తీశారు. మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో 55 మంది దుకాణదారులకు డ్రా తీయించి షాపులను కేటాయించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ, పారదర్శకంగా అందరి సమక్షంలో డ్రా తీసి షాపులను కేటాయించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ రవిబాబు పాల్గొన్నారు.

పలుచోట్ల 'ఏపీకి జగనే ఎందుకు కావాలి'

బైక్ ర్యాలీ చేపడుతున్న కెకె రాజు, నాయకులు

ప్రజాశక్తి-యంత్రాంగం

'ఏపీకి జగన్ ఎందుకు కావాలి' కార్యక్రమాలను గురువారం పలు చోట్ల నిర్వహించారు.

భీమునిపట్నం : మండలంలోని అమనాం గ్రామంలో 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం నిర్వహించారు స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సభలో మాట్లాడారు. సర్పంచ్ దంతులూరి ఉమాదేవి అధ్యక్షతన జరిగిన సభలో మాజీ మంత్రి బాలరాజు, ఎంపిపి దంతులూరి వెంకట శివ సూర్యనారాయణరాజు, జెడ్‌పిటిసి సభ్యులు గాడు వెంకటప్పుడు, వైసిపి నాయకులు డి.పెదబాబు, బోని బంగారునాయుడు, యలమంచిలి సూర్యనారాయణ, గాడు వెంకట నారాయణ, చెల్లూరి నగేష్ బాబు, గాడు శ్రీను, సరగడ రఘునాథరెడ్డి, పొట్నూరు చంద్రశేఖర్, సిరిగిడి ఈశ్వరరావు పాల్గొన్నారు.

జివిఎంసి 4వ వార్డులో

జివిఎంసి నాలుగో వార్డు బీచ్ రోడ్డు చేపలుప్పాడలో వార్డు కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడారు. మాజీ మంత్రి బాలరాజు హాజరయ్యారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు.

ఆనందపురం : ఆనందపురం మండలం పెద్దిపాలెం గ్రామంలో 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రజలకు మేలు చేసే ఎన్నో సంక్షేమ పథకాలను జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బాలరాజు, ఎంపిడిఒ లవరాజు, జెడ్‌పిటిసి కోరాడ వెంకటరావు, బంక సత్యం, కాకర్లపూడి వరహాలరాజు, మజ్జి వెంకటరావు, పాండ్రంకి శ్రీను, బొట్ట ధనలక్ష్మి, రామకృష్ణ, బి.భారతమ్మ, బి.రాజు తదితరులు పాల్గొన్నారు.

సీతమ్మధార ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయం నుంచి 42వ వార్డు పరిధి న్యూకాలనీ హైస్కూల్ వరకు వైసిపి సమన్వయకర్త కెకె.రాజు ఆధ్వర్యాన బైక్ ర్యాలీ నిర్వహించారు. 42వ వార్డు కార్పొరేటర్ ఆళ్ల లీలావతి, నాయకులు శ్రీనివాసరావు సమక్షంలో ప్రభుత్వం సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల వివరాలతో కూడిన బోర్డును ప్రారంభించారు. జగన్నాథపురం మూడుగుడులు వద్ద జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్‌కుమార్, నాయకులు సనపల చంద్రమౌళి, కటుమూరి సతీష్, బాణాల శ్రీనివాసరావు, కంపా హనుక్, అల్లు శంకరరావు, కంటిపాము కామేశ్వరి, కె.అనిల్‌కుమార్ రాజు, సాడి పద్మారెడ్డి, సారిపిల్లి గోవింద్, పి.ఉషశ్రీ, వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, బర్కత్ అలి, కెవిఎన్ శశికళ, సేనాపతి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్ల:

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమం మండలంలో గురువారం చౌడువాడ గ్రామంలో అధికారులు, నాయకులు నిర్వహించారు. ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, మండల వైసిపి అధ్యక్షులు కిల్లాడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జడ్పిటిసి సభ్యురాలు ఉమాదేవి, వైస్ ఎంపీపీ దత్తుడురాజు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గోపాలకృష్ణ, పలు గ్రామాల సర్పంచ్లతో పాటు ఎంపీటీసీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పలువురు వాలంటీర్లు హాజరు కాకపోవడం పట్ల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

భీమిలిలో...

విరాళం అందజేస్తున్న పైలా ప్రసాదరావు

రూ.10 వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మాడుగుల:మండల కేంద్రంలో అంబేద్కర్ కాలనీ మరిడిమాంబ పండగకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుడు పైలా ప్రసాదరావు రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. గురువారం స్థానిక అంబేద్కర్ కాలనీలో మరిడిమాంబ అమ్మవారి పండుగను ఘనంగా జరపడానికి తన వంతు ప్రోత్సాహకంగా ఆర్థిక సహాయాన్ని అందించి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జ్ పుప్పాల రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు మరువాడ ఈశ్వరరావు, ఢిల్లీ నానాజీ, వంతల ప్రకాష్, వంతల ఝాన్సీ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ కనెక్షన్లు

ప్రజాశక్తి-పాడేరు:ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకంపై కలెక్టర్ సుమిత్ కుమార్ గురువారం ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, పిఒలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో గ్యాస్ కనెక్షన్ లేని వారికి ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్ జారీ చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని కనీసం జిల్లాలో పదివేల గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయుటకు గాను యాక్షన్ ప్లాన్ చేసుకోవాలన్నారు.

అత్యాచారయత్నంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని ఒక గ్రామంలో మానసిక దివ్యాంగురాలైన మైనర్ బాలికపై, అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అత్యాచార యత్నంకు ప్రయత్నించడంతో స్థానికులు గమనించి బాలికను రక్షించారు. ఈ మేరకు గురువారం బాలిక తల్లి, గ్రామస్తులతో కలిసి ఎస్ఐ విభూషణరావుకు ఫిర్యాదు చేసింది. మానసిక దివ్యాంగురాలైన తమ కుమార్తె (12) ఈనెల 5న చర్చికి వెళ్లిందని, చర్చి పక్కన ఉన్న ఇంట్లో నివాసం ఉంటున్న యువకుడు తమ కుమార్తెను పిలిచి, అసభ్యకరంగా ప్రవర్తించి, లైంగికంగా వేధించి, అత్యాచారయత్నం చేయ బోతుండగా స్థానికులు గమనించి కేకలు పెట్టి తమ కుమార్తెను రక్షించారని బాలిక తల్లి గురువారం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

నిరసన చేపడుతున్న గిరిజనులు

డోలీలతో వినూత్న నిరసన

ప్రజాశక్తి-రోలుగుంట:మా కొండ శిఖర గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఆదివాసీ గిరిజనులు డోలీలతో వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు జిల్లా మూలపేట పంచాయతీ జాజులబంద కొండ శిఖర గ్రామానికి వెళ్లాలంటే అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం ఆర్ల గ్రామం నుండి ఎత్తైన కొండ శిఖర గ్రామమైన జాజుల బంధ గ్రామంలో 150 మంది కోదు ఆదివాసి గిరిజన జనాభా నివసిస్తున్నామన్నారు. ఈ గ్రామాన్ని ఆనుకొని నేలబంద, పిత్రి గడ్డ, పెదగరువు మొత్తంగా 250 మంది జనాభా నివసిస్తున్నారన్నారు. ఈ గ్రామాలకు కనీసం రోడ్డు సౌకర్యం లేకపోవడంతో 2021 సంవత్సరంలో గ్రామస్తులు శ్రమదానంతో కాలిబాట నిర్మాణం చేసుకున్నామని, భారీ వర్షాలకు ఈ రోడ్డు కొట్టుకు పోవడంతో కనీసం నడవడానికి వీలులేని పరిస్థితి ఏర్పడిందన్నారు. తమ గ్రామస్తులకి ఫారెస్ట్ అనుమతులు ఇవ్వాలని, ఎన్ఆర్ఇజిఎస్ నిధులు కేటాయిస్తే తాము రోడ్డు నిర్మాణం చేసుకుంటామని తెలిపారు. గ్రామంలో ఎవరికైనా జ్వరం వచ్చినా, రేషన్ బియ్యం తీసుకోవాలన్న 20 కిలోమీటర్ల నడవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు.

అనుమతులు తప్పనిసరి

- ఎస్ఐ విభూషణరావు

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని అనుమతులు లేకుండా బాణాసంచా తయారు చేసినా, నిలువలు ఉంచినా చర్యలు తప్పవని ఎస్ఐ విభూషణరావు హెచ్చరించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ, దీపావళి సందర్భంగా లైసెన్స్ ఉన్న వారు మాత్రమే బాణాసంచా అమ్మకాలు చేపట్టాలని, మిగిలినవారు ఎట్టి పరిస్థితుల్లోనూ దుకాణాలు ఏర్పాటు చేయకూడదని సూచించారు. లైసెన్స్ కలిగిన షాప్ యజమానులు తమను సంప్రదిస్తే నిర్దేశించిన ప్రాంతాల్లో షాపులు ఏర్పాటు చేసుకుని బాణాసంచాలు విక్రయించే అనుమతులు ఇస్తామన్నారు. తప్పనిసరిగా షాపు యజమానులు నియమ నిబంధనలు పాటించాలన్నారు.

టిడిపి నేతల ప్రచారం

ప్రజాశక్తి-యస్.రాయవరం:మండలంలో బాబూ షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించినట్లు టిడిపి మండల అధ్యక్షులు అమలకంటి అబద్ధం తెలిపారు. గురువారం పైతారుపేట గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలంలో ముఖ్య నాయకులు కరపత్రాలను గ్రామ ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవి రమణ బాబు, నాయకులు వెంకటేశ్వరరావు, సర్పంచ్ వజ్రపు శంకర్ పాల్గొన్నారు.

హెటిరో రెండో పైపులైన్

అనుమతులు రద్దు చేయాలి

కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు సిపిఎం వినతి

వినతిపత్రం అందజేస్తున్న అప్పలరాజు, మత్స్యకారులు

ప్రజాశక్తి-నక్కపల్లి:మత్స్యకారుల జీవనోపాధి, పర్యావరణానికి నష్టం కల్పించి, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణ పనులు చేపడుతున్న హెటిరో డ్రగ్స్ కంపెనీ రెండవ పైప్ లైన్ అనుమతులు రద్దు చేయాలని, పనులు నిలుపుదల చేయాలని కోరుతూ కాలుష్య నియంత్రణ మండలి జిల్లా అధికారులకు మత్స్యకారులతో కలిసి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు వినతి పత్రం అందజేసారు. గురువారం విశాఖపట్నంలో కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగిరెడ్డి, ఏఒ శ్రీనివాస్‌లకు సమస్యను విన్నవించి వినతిపత్రం అందజేశారు. నక్కపల్లి మండలంలోని హెటిరో డ్రగ్స్ కంపెనీ ఉత్పత్తి ప్రారంభించి, సముద్రంలోకి రసాయనాలను విడిచి పెట్టిన తరువాత నుండి సముద్రంలో చేపల వేటపై ఆధారపడి బతుకుతున్న మత్స్యకారుల జీవనోపాధి దెబ్బ తిందన్నారు. హెటిరో డ్రగ్స్ కంపెనీ ప్రభావిత గ్రామాలు రాజయ్యపేట, బోయపాడు, పెదతీనార్ల, దొండవాక, చినతీనార్ల మత్స్యకారులు చేస్తున్న ఆందోళనను కనీసం పట్టించుకోలేదన్నారు. కంపెనీ సముద్రంలోకి విడిచి పెడుతున్న వ్యర్ధ రసాయనాలతో చేపల పునరుత్పత్తి తగ్గిందని, దీంతో సముద్రంలోకి చేపల వేటకు వెళ్తున్న మత్స్యకారులకు చేపలు దొరకక, బతుకు తెరువు కోసం వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఎదురైందని ఆవేదన వ్యక్తం చేశారు. హెటిరో వాయు కాలుష్యంతో పరిసర ప్రాంత ప్రజలు అనేక రకాల వ్యాధులతో బాధపడుతున్నారన్నారు. ఈ సమస్యలతో బాధపడుతున్న ప్రజలను ఆదుకోవాల్సింది పోయి, హెటిరో రెండవ పైప్ లైన్ కు కాలుష్య నియంత్రణ మండలి అనుమతులు మంజూరు చేయడం విచారకరమన్నారు. నిబంధనలకు విరుద్ధంగా డీశాలినేషన్ ప్లాంట్ నిర్మించినప్పటికీ శాఖాపరమైన చర్యలు తీసుకోలేదన్నారు. ప్రభుత్వ, అటవీ భూముల్లో రెండవ పైప్ లైన్ నిర్మాణ పనులకు అనుమతులు మంజూరు చేసి, హెటిరో కంపెనీ తప్పుడు పనులను పరోక్షంగా సమర్థిస్తున్నట్లు కనబడుతోందన్నారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నియమించిన జాయింట్ కమిటీ హెటిరో కంపెనీ పర్యావరణ ఉల్లంఘనలకు పాల్పడినట్లు పేర్కొందని, పర్యావరణ నష్టానికి రూ.6.94 కోట్లు అపరాధరుసుము విధించాలని సిఫార్సు చేసినప్పటికీ కాలుష్య నియంత్ర మండలి హెటిరో పర్యావరణ ఉల్లంఘనలపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. ఎన్‌జిటిలో కేసు విచారణలో వుండగానే రెండవ పైప్ లైన్ అనుమతులు ఎలా మంజూరు చేశారని ప్రశ్నించారు .200 మిల్లీమీటర్ల వ్యాసార్థం కల్గిన మొదటి పైప్ లైన్ స్థానంలో 500 మిల్లీమీటర్ల వ్యాసార్థం కల్గిన కొత్త పైప్ లైన్ నిర్మాణానికి కాలుష్య నియంత్రణ మండలి అనుమతులు మంజూరు చేసిందని, రెండ వ పైప్ లైన్ సామర్థ్యానికి తగిన రసాయన నీటిని సముద్రంలోకి విడిచిపెడితే మత్స్యకారుల జీవనోపాధి పూర్తిగా దెబ్బతింటుందని అధికారులకు తెలియజేశారు. హెటిరో కంపెనీ డిశ్చార్జ్ పాయింట్ నుంచి సముద్రంలోపలకు వేసే పైప్ లైన్ పొడవు 4.3 కిలోమీటర్లలో 2,3 కిలోమీటర్లు భూమిలో కాగా, మరో రెండు కిలోమీటర్లు సముద్రం లోపల వేయడానికి హెటిరో యాజమాన్యం ఏర్పాట్లు చేస్తోందన్నారు. 2,3 కిలోమీటర్లలో ఎన్.నర్సాపురం, సిహెచ్. లక్ష్మీపురం, రాజయ్యపేట, పెదతీనార్లలో ప్రభుత్వ, అటవీ శాఖ భూములున్నాయన్నారు. 2021 నవంబరు 15న కాలుష్య నియంత్రణ మండలికి హెటిరో చేసిన దరఖాస్తుపై జారీ చేసిన ఎన్‌ఓసి రద్దు చేయాలని కోరారు. పర్యావరణ నిబంధనలు ఉల్లంఘిస్తున్న హెటిరో యాజమాన్యంపై చర్యలు తీసుకుని ,వెంటనే పైపులైన్ పనులు నిలుపుదల చేసి మత్స్యకారులకు న్యాయం చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో మత్స్యకార నాయకులు ఎం.మహేష్ బాబు, జి.సోమేశ్వరరావు, సిహెచ్.సోమేష్, కె.కాశీ, పి.రమణ, బి.నూకరాజు, ఎం.బాపూజీ ఉన్నారు .

రేషన్ సరుకుల పంపిణీలో అలసత్వం వద్దు

- రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఇ.లక్ష్మి రెడ్డి

అధికారులతో మాట్లాడుతున్న ఆహార కమిషన్ సభ్యులు లక్ష్మి రెడ్డి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : రేషన్ సరుకుల పంపిణీలో ఎలాంటి జాప్యం చేయరాదని ఎం.డి.యు. వాహనాల ద్వారా సకాలంలో లబ్ధిదారులకు సరుకులు అందజేయాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఈ.లక్ష్మి రెడ్డి నిర్వాహకులను, సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం ఆయన నగరంలో పలు రేషన్ డిపోలు, అంగన్వాడీ సెంటర్, ప్రాథమిక పాఠశాల, మధ్యాహ్న భోజనం పథకాలను తనిఖీ చేసి తగు సూచనలు ఇచ్చారు. పంపిణీలో పొరపాట్లు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా పౌర సరఫరాల అధికారి సూర్యప్రకాష్‌రావు, ఇతర శాఖల అధికారులతో కలిసి ఆహార కమిషన్ సభ్యుడు లక్ష్మి రెడ్డి చినగదిలి మండలంలో పలు రేషన్ డిపోలను, రేషన్ పంపిణీ వాహనాలను తనిఖీ చేశారు. ఈ క్రమంలో అరిలోవ అంబేద్కర్ నగర్లో రేషన్ డిపో నెంబర్ 228 లో తనిఖీ నిర్వహించి అక్కడ ఐదు క్వింటాల్ బియ్యం తక్కువగా ఉండడం చూసి షాప్ ను సీజ్ చేయించి, 6 ఎ కేసు నమోదు చేయాలని డిఎస్ఓకు ఆదేశించారు. స్టాక్ సరిపడ లేకపోవడం, రిజిస్టర్ నిర్వహణ సరిగా లేక పోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బియ్యం పంపిణీ వాహనదారుడు అక్రమాలకు పాలుపడుతున్నట్లు ఆహార కమిషన్ సభ్యులు గుర్తించి తగు చర్యలు తీసుకోవలసిందిగా జిల్లా పౌరసరఫరాల అధికారి కి ఆదేశించారు. అరిలోవ అంగన్వాడీ 6లో గుడ్లు ఎక్కువగా ఉండటాన్ని గుర్తించారు. సూపర్వైజర్, అంగన్వాడీ సహాయకురాలికి మెమో జారీ చేయాలని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కు ఆదేశించారు. అడివివరం నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అడివివరం లో మహాత్మా బాపు జ్యోతి రావు పూలే వసతి గృహాన్ని తనిఖీ చేశారు.కందిపప్పు, ఇతర సరుకులు నాణ్యత లేనివని గమనించి వాటిని పరీక్షలు నిర్వహించి నివేదిక ఇవ్వమని జిల్లా ఫుడ్ కంట్రోలర్ కు ఆదేశాలు జారీ చేసారు. అడివివరంలో అంబేద్కర్ గురుకులం, ఆనందపురం ఎంఎల్ఎస్ పాయింట్లో తనిఖీలు నిర్వహించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడియస్ పిడి వెంకటేశ్వరి, డియమ్ సివిల్ సప్లై రాజేశ్వరీ, డిఇఓ చంద్రకళ, లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ రామారావు, రెవెన్యు ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎయులో కారా జయంతి వేడుకలు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ: ఎయు తెలుగు విభాగం నిర్వహణలో కథా ప్రపూర్ణ కాళీపట్నం రామారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కారా చిత్రపటానికి ప్రిన్సిపాల్, ఆచార్యులు, పరిశోధక విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షత వహించారు. ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎ.నరసింహారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కారా మాష్టారు కథలల్లో సంఘ సంస్కరణ దృక్పథం ఉందన్నారు. ఆయన రాసిన ప్రతి కథ సామాజిక దృక్కోణంలో ఆవిష్కరించబడిందని, అందుకే ఆయన కథలు సాహిత్యంలో అజరామరంగా నిలిచాయన్నారు.దేశంలోనూ కథలకోసం ఒక ఇల్లులేదని కారా తన ఇంటినే కథా నిలయంగా మలచి తెలుగు సాహిత్యంలో వెలువడే ప్రతి కథను అందులో భాగస్వామ్యం అయ్యేటట్లు తీర్చిదిద్దారని అలాంటి మహోన్నత వ్యక్తిత్వ జీవితం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఆచార్యులు ఏ.సీతారత్నం, ఏ.ఈశ్వరమ్మ, ఆచార్య బూసి వెంకటస్వామి, కట్టెపోగు రత్నశేఖర్, పెండ్యాల లావణ, వెంకటేశ్వర్లు, సమైక్య భారతి జాతీయ సమన్వయకర్త కన్నయ్య, పరిశోధక విద్యార్థులు కుశరాజు, గోవిందరావు, స్వామి విద్యార్థులు పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న అచార్యులు, అధ్యాపకులు

కరపత్రాన్ని ఇస్తున్న గ్రంథాలయాధికారి

గ్రంథాలయ వారోత్సవాలపై ప్రచారం

ప్రజాశక్తి-గొలుగొండ:స్థానిక శాఖ గ్రంథాలయంలో ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు జరుగనున్న గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పాఠశాలలకు గ్రంథాలయ అధికారి రాజబాబు కరపత్రాలను అందజేశారు. స్థానిక కస్తూర్బా విద్యాలయం, స్థానిక ఏపీ రెసిడెన్షియల్ స్కూల్తో పాటు పలు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను ఆహ్వానించారు. వారోత్సవాలు సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

కోటవురట్ల: కోటవురట్ల, పాములవాక గ్రంథాలయాలలో ఈనెల 14 నుంచి జరగనున్న 56వ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని శాఖా గ్రంథాలయ అధికారి అప్పలనాయుడు తెలిపారు. ఈ మేరకు ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు కరపత్రాన్ని విడుదల చేశారు. 14న బాలల దినోత్సవ సందర్భంగా నెహ్రూ జయంతి, 15న చిత్రలేఖనం, 16న అయ్యంకి వెంకటరమణ సంస్మరణ, క్విజ్ పోటీలు, 17న పుస్తక ప్రదర్శన, సభ్యత్వ సేకరణ, వ్యాసరచన పోటీలు, 18న మత్తు పదార్థాలు యువతపై ప్రభావంపై డిబేట్, 19న మహిళా దినోత్సవ సందర్భంగా ఇందిరాగాంధీ జయంతికి నివాళి, 20న విద్యార్థులకు మాస్ రీడింగ్, ముగ్గుల పోటీలు, విజేతలకు బహుమతులు ప్రధానోత్సవం నిర్వహిస్తారని అధికారులు తెలిపారు. ఈ అన్ని కార్యక్రమాలను విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.